RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 341 | ఆదివారం 13 - 07 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## అమెరికా స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి

- రాష్ట్రం, అమెరికా మధ్య సారూప్యతలెన్నో
- 2035 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- అమెరికా నుంచి అధిక పెట్టుబడులు రావాలి: సీఎం రేవంత్
- హైదరాబాద్ కేంద్రంగా ఐటీ, ఫార్మా, రక్షణ, తయారీ, ఏరోస్పేస్ వంటి రంగాలకు చెందిన దాదాపు 200 అమెరికా కంపెనీలు



అమెరికాకు, తెలంగాణ రాష్ట్రానికి మధ్య ఎంతో సారూప్యత ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఓటమిని అంగీకరించకుండా, ఎప్పుడూ బలమైన దేశంగా అనేక అంశాల్లో అమెరికా సానుకూల మార్గంలో పరిష్కారాలను చూపిందని చెప్పారు. తెలంగాణ కూడా అదే స్ఫూర్తితో పనిచేస్తూ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హోటల్ తాజ్‌కృష్ణలో శుక్రవారం జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమెరికా ప్రజలకు - మిగతా 2 లో

## హైడ్రా చర్యలతో హైదరాబాద్‌లో తీరనున్న నీటిసమస్య!

2 లో

HYDRAA

- కబ్జాల నుంచి కూకట్‌పల్లి నల్ల చెరువుకు విముక్తి
- మాదాపూర్ సున్నం చెరువుకు కూడా పూర్వవైభవం
- ఉప్పల్ నల్ల చెరువు ప్రక్షాళనపై హైడ్రా దృష్టి
- నల్లచెరువును సుందరీకరణం చేయడం వల్ల చాలా మంచి వాతావరణం ఏర్పడింది
- హైదరాబాద్ నగరంలో వరద నివారణ తగ్గాలంటే చెరువులను అభివృద్ధి చేయడమే మార్గమంటోన్న హైడ్రా

## ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ రెడ్డి భేటీ



- తెలంగాణ అభివృద్ధి అంశంపై చర్చ
- జుబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్. మహేంద్ర దేవ్‌తో సమావేశం
- సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర ఆదాయం వడ్డీలకే సరిపోతోందని రేవంత్ రెడ్డి ఆందోళన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్. మహేంద్ర దేవ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే అంశంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం - మిగతా 2 లో

## మందుబాబులకు షాకింగ్ న్యూస్



- జులై 13, 14న రెండు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్
- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు రెండు రోజుల పాటు జరుగుతాయి
- ఉజ్జయిని మహంకాళి బోనాల పండగ సందర్భంగా రెండు రోజుల పాటు మద్యం షాపులు మూసేయ్యాలంటూ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ

## 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారి మహిళా రెస్క్యూ బృందం

- సింగరేణిలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సేవలు అందించేలా ఈ మహిళలు సన్నద్ధమయ్యారు
- తొలి మహిళా రెస్క్యూ బృందంగా
- శిక్షణ పొందిన 13 మంది అమ్మాయిలు
- విపత్కర పరిస్థితుల్లో సేవలు అందించేలా
- 14 రోజుల పాటు శిక్షణ
- ధ్రువీకరణ పత్రాలను అందుకున్న మహిళా రెస్క్యూ టీమ్





## దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్' సాధ్యం కాదు

- వికసిత్ భారత్‌కు మార్గం 'వికసిత్ కేరళం' ద్వారానే ఉంటుంది
- కేరళలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన
- కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్‌ను ప్రారంభించిన అమిత్ షా
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతామని వెల్లడి
- బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మాత్రమే కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకురాగలదు
- కేరళ అధికార, ప్రతిపక్షాలపై విమర్శల వర్షం



దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్' సాధ్యం కాదు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్‌ను ప్రారంభించిన ఆయన, అక్కడి అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌లు - మిగతా 2 లో


## జులై 15న భూమి మీదకు భారత వ్యోమగామి శుభాంశు శుక్లా



- క్రూ డ్రాగన్ అంతరిక్ష నౌకను తొలగించిన జులై 15న మధ్యాహ్నం 3 గంటలకు కాలిఫోర్నియా తీరంలో వ్యోమగాములు ల్యాండ్
- యాక్సియం- 4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన శుభాంశు శుక్లా
- భూమికి తిరిగొచ్చాక భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు వారం రోజులు క్వారంటైన్
- కాలిఫోర్నియా తీరంలో వ్యోమగాములు ల్యాండింగ్
- అతడి యాత్ర అనుభవం 2027లో మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమం గగన్ యాన్‌ను ప్లాన్ చేయడంలో, అమలుకు పనికొస్తుంది

యాక్సియం- 4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా మరో ముగ్గురు 18 రోజుల యాత్ర అనంతరం జులై 15న భూమ్మీదకు తిరిగి రానున్నారు. జులై 15న ఐఎస్ఎస్‌ను వీడి కాలిఫోర్నియా తీరంలో వ్యోమగాములు ల్యాండ్ అవ్వనున్నారు. వెంటనే నలుగురు వ్యోమగాములను వారం రోజుల పాటు క్వారంటైన్‌కు - మిగతా 2 లో


## టీటీడీలో అన్య మతస్థులున్నారు,విచారణ కొనసాగుతోంది



- తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్య మతస్థులు ఉన్నారన్నది వాస్తవమని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు
- ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి తిరుమలలో టీటీడీ, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశం
- సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వెల్లడించిన మంత్రి ఆనం
- నిరుద్యోగులుగా రాష్ట్రంలో 590 మంది వేదపండితులు
- వారికి రూ.3000లు ఇవ్వాలని నిర్ణయించారు

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలువురు కేంద్రమంత్రులతో భేటీలు
- రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ
- గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి ఆయా మంత్రిత్వ శాఖలతో చర్చలు
- ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, - మిగతా 2 లో

## విమాన ప్రమాదంపై నివేదిక సమర్పించిన ఏఏఐబీ

- అహ్మదాబాద్ విమాన ప్రమాద నివేదికపై స్పందించిన రామ్మోహన్ నాయుడు
- ఒక పైలట్ మరో పైలట్‌ను ఆ స్విచ్ ఎందుకు ఆపివేశావని ప్రశ్నించగా, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరొక పైలట్ చెప్పినట్లు నివేదిక
- పమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో సమర్పించిన ప్రాథమిక నివేదికపై ఆయన స్పందన
- తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలన్న రామ్మోహన్ నాయుడు
- అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని సూచన



అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తక్షణమే ఒక నిర్ణయానికి రావొద్దని, తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) సమర్పించిన ప్రాథమిక నివేదికపై ఆయన స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు, సిబ్బంది మనకు ఉన్నారని, వారు విమానయాన రంగానికి వెన్నుముక వంటి వారని మంత్రి అన్నారు. వారే విమానయాన రంగానికి ప్రధాన వనరులని, వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఎటువంటి నిర్ధారణకు రాకుండా తుది నివేదిక కోసం వేచి - మిగతా 2 లో

## గోదావరికి వరద పోటు



- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- పరవళ్లు తొక్కుతున్న గోదావరి
- ధవళేశ్వరం దగ్గర 175 గేట్ల నుంచి 6 లక్షల క్యూసెక్కులు వరద సముద్రంలోకి విడుదల
- పి. గన్నవరం మండలం గంటి పెద్దపూడి వద్ద గోదావరి మధ్యలో గ్రామాల ప్రజలు పడవల్లో రాకపోకలు
- మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది
- ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు శబరి నది ఉధృతి వల్ల గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

ఆదివారం 13 - 07 - 2025

# మొదటిపేజీ తరువాయి

## అహ్మదాబాద్ విమాన ప్రమాద నివేదికపై స్పందించిన రామ్మోహన్ నాయుడు

చూద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో అనేక సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయని ఆయన అన్నారు. అందుకే నివేదికపై ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు అవుతుందని అభిప్రాయపడ్డారు.అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏఏఐబీ 15 పేజీలతో కూడిన ప్రాథమిక నివేదికను ఇటీవల సమర్పించింది. విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే ఇంధన నియంత్రణ స్విచ్‌లు ఆగిపోయినట్లు ఆ నివేదికలో పేర్కొంది. ఒక పైలట్ మరో పైలట్‌ను ఆ స్విచ్ ఎందుకు ఆపివేశావని ప్రశ్నించగా, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరొక పైలట్ చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. కాక్‌పిట్‌లో పైలట్ల చివరి మాటలు ఇవేనని ఏఏఐబీ తెలిపింది. ఆ తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చారని పేర్కొంది.

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు.జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారి మహిళా రెస్క్యూ బృందం

136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణిలో పలువురు మహిళలు తొలి మహిళా రెస్క్యూ బృందంగా శిక్షణ పొందారు. సింగరేణిలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సేవలు అందించేలా ఈ మహిళలు సన్నద్ధమయ్యారు. బొగ్గు బావిలోకి నీరు వచ్చినా, విషవాయువు వ్యాపించినా, లేదా ఇతర విపత్కర పరిస్థితులు తలెత్తినా వీరు సేవలు అందించనున్నారు.13 మంది యువతులకు సింగరేణి యాజమాన్యం శిక్షణ ఇచ్చింది. వీరు 14 రోజుల పాటు కఠోర శిక్షణ పొందారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం సింగరేణి సీఎండీ వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు.

## ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ రెడ్డి భేటీ

గౌరవించుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు.హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించినట్లు ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. అనుసంధానంగా రేడియల్ రోడ్లను కూడా నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.అదే సమయంలో అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, తిరిగి చెల్లించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీలు చెల్లించడానికే అధిక ఆదాయం ఖర్చు చేయవలసి వస్తోందని అన్నారు. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపై వడ్డీ తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.

## మందుబాబులకు షాకింగ్ న్యూస్

మందుబాబులకు ఒక్కరోజు చుక్క లేకపోయినా ఏదో కోల్పోయినట్లే అనిపిస్తుంది. ఉదయం అంతా పనిచేసినా, రాత్రికి ఒక్క పెగ్గు తాగందే నిద్రపోరు. ఇక పండగల సమయంలో ఈ జోరు మరింత ఉంటుంది. తాజాగా మద్యం లవర్స్‌కు నగర పోలీసులు షాక్ ఇచ్చారు. రెండు రోజుల పాటు మద్యం దుకాణాలు మూసేయ్యాలని ఆదేశాలు జారీ చేశారు. ఇంతకీ మద్యం షాపులు ఎప్పుడు బంద్ కానున్నాయి మళ్లీ తిరిగి ఎప్పుడు ఓపెన్ అవుతాయి కారణం ఏంటి తదితర వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.ప్రస్తుతం ఆషాఢ మాసం నడుస్తోంది. ఇక ఆషాఢం అంటే భాగ్యనగరంలో బోనాల సందడి మామూలుగా ఉండదు. ప్రతి ఆదివారం జంట నగరాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు ఎత్తుకుంటారు. ఇక శివసత్తుల పూనకాలు, పోతురాజుల నృత్యాలు ఇలా ఒక్కటేమిటి నెలరోజుల పాటు ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ముఖ్యంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు రెండు రోజుల పాటు జరుగుతాయి. ఓరోజు బోనాల జాతర జరగగా, మరోరోజు రంగం కార్యక్రమం జరుగుతుంది. ఈ రెండు రోజులు భారీ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈ క్రమంలోనే బోనాల ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, సమాజంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే ఉజ్జయిని మహంకాళి బోనాల పండగ సందర్భంగా రెండు రోజుల పాటు మద్యం షాపులు మూసేయ్యాలంటూ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు.మహంకాళి బోనాలను పురస్కరించుకుని జులై 13, 14న వైన్ షాప్‌లు బంద్ చేయాలని ఆదేశించారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో జులై 13వ తేదీ ఆదివారం ఉదయం 6 నుంచి 15వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు మద్యం షాపులు మూసేయ్యాలని సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ సెంట్రల్, ఈస్ట్, నార్త్ జోన్ల పరిధిలోని గాంధీనగర్, లాలాగూడ, చిలకలగూడ, బేగంపేట, వారాసిగూడ, తుకారంగేట్, గోపాలపురం, మారేడ్?పల్లి, మహంకాళి, రామ్‌గోపాల్ పేట, మార్కెట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని మద్యం షాపులు, కల్లు దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు రెండు రోజుల పాటు మూతపడనున్నాయి.ఇప్పటికే పలుసార్లు వైన్స్ బంద్: 2025 సంవత్సరంలో ఇప్పటికే పలుమార్లు మద్యం దుకాణాలు మూతబడ్డాయి. ఫిబ్రవరిలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు వైన్స్? దుకాణాలు బంద్? అయ్యాయి. ఇక మార్చి 14న హోలీ కారణంగా హైదరాబాద్?లోని మద్యం దుకాణాలు మూతపడ్డాయి. ఏప్రిల్? 6న శ్రీరామనవమి సందర్భంగా కూడా రాష్ట్రవ్యాప్తంగా వైన్? షాపులను మూసేశారు. ఏప్రిల్? 12 హనుమాన్? జయంతి రోజు కూడా మందు షాపులను బంద్? చేశారు.

## దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్' సాధ్యం కాదు



మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో అవినీతిని సృష్టించాయని, బుజ్జగింపు రాజకీయాలను అనుసరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ రెండు పార్టీలు కేరళను 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్ఐ) లాంటి దేశ వ్యతిరేక శక్తులకు సురక్షితమైన స్వర్గధామంగా మార్చాయని ఆరోపించారు.

**బీజేపీతోనే అభివృద్ధి**

పుత్తారికండం మైదానంలో జరిగిన వార్డు స్థాయి నాయకుల సమావేశంలో, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో బీజేపీ పెద్ద సమావేశాన్ని నిర్వహించింది. అందులో పాల్గొన్న అమిత్ షా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, "బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మాత్రమే కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకురాగలదు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ వల్ల ఇది సాధ్యంకాదు. బలమైన దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి లేకుండా 'వికసిత్ భారత్' సాకారం కాదు. వికసిత్ భారత్‌కు మార్గం 'వికసిత్ కేరళం' ద్వారానే ఉంటుంది. కనుక ఇప్పటి నుంచి బీజేపీ ప్రాథమిక లక్ష్యం 'వికసిత్ కేరళం' అవుతుంది" అని అన్నారు.

**సీఎం కుర్చీ కంటే అభివృద్ధికే ప్రధాన్యత**

'వికసిత్ కేరళం మిషన్' లోగోను ఆవిష్కరించిన అమిత్? షా, ముఖ్యమంత్రి పీఠం కంటే కేరళ రాష్ట్ర అభివృద్ధే (వికసిత్ కేరళం) తమ ధ్యేయమని అన్నారు.

**'పీఎఫ్ఐ'పై నిషేధం!**

2022లో కేంద్ర ప్రభుత్వం 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్?ఐ)తోపాటు, దాని అనుబంధ సంస్థలను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించింది. అయితే పీఎఫ్?ఐపై కేరళ ప్రభుత్వం నిషేధం విధించలేదు. దీనిపై కూడా అమిత్? షా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పీఎఫ్?ఐ సంస్థపై నిషేధం విధించే అన్ని అధికారాలు కేరళ ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, ఎందుకు అలా చేయడం లేదని' ప్రశ్నించారు.కానీ మోదీ సర్కార్? దేశ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపిందని, అందులో భాగంగా వివిధ ప్రాంతాలకు వ్యాపించిన పీఎఫ్?ఐపై నిషేధం విధించి, దాని అగ్ర నాయకులను అరెస్ట్ చేయించిందని అమిత్ షా పేర్కొన్నారు.

**కేడర్ కంటే అభివృద్ధికే ప్రాధాన్యం!**

"బీజేపీ, సీపీఎం రెండూ కేడర్ అధారిత పార్టీలు. అయితే ఈ రెండు పార్టీల మధ్య ప్రధానమైన వ్యత్యాసం ఉంది. బీజేపీ కేడర్ కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుంది. కానీ సీపీఎం రాష్ట్ర అభివృద్ధి కంటే కార్యకర్తల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తుంది" అని అమిత్ షా అన్నారు.అసోం, త్రిపురల్లో బలమైన పార్టీలు ఉన్నప్పటికీ, అక్కడ బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని, అలాగే తమిళనాడులో కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తుందని అమిత్ షా అన్నారు. ఇక 2026 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా బీజేపీ బరిలోకి దిగుతుందని ఆయన ప్రకటించారు.కేరళలో ఈ ఏడాది చివర్లలో స్థానిక సంస్థల ఎన్నికలు, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే అమిత్ షా కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్?ను ప్రారంభించారు.

## జులై 15న ఐఎస్ఎస్‌ను వీడి భూమి మీదకు భారత వ్యోమగామి శుభాంశు శుక్లా



మొదటిపేజీ తరువాయి

తరలించనున్నట్లు అధికారులు తెలిపారు.

**ఇస్రో ప్రకటన**

క్రూ డ్రాగన్ అంతరిక్ష నౌకను తొలగించిన జులై 15న మధ్యాహ్నం 3 గంటలకు కాలిఫోర్నియా తీరం సమీపంలో ముగ్గురు వ్యోమగాములు ల్యాండ్ అవుతారని ఇస్రో ఓ ప్రకటనలో తెలిపింది. ల్యాండింగ్ తర్వాత భూ వాతావరణానికి వారి శరీరాలు అలవాటుపడేందుకు వీలుగా వైద్యాధికారుల పర్యవేక్షణలో (సుమారు 7 రోజులు) పునరావాసంలో ఉంటారని పేర్కొంది. వారం రోజుల పాటు ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్ నిరంతరం పర్యవేక్షిస్తారని వెల్లడించింది.అంతరిక్షం నుంచి భూమికి బయల్దేరే ముందు కూడా వారికి పలు ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తారని స్పష్టం చేసింది. శుభాంశు శుక్లా మంచి ఆరోగ్యంగా, ఉత్సాహంతో ఉన్నారని వెల్లడించింది. కాగా, శుభాంశు శుక్లా రోదసీ యాత్ర కోసం ఇస్రో సుమారు రూ. 550 కోట్లు ఖర్చు చేసింది. అతడి యాత్ర అనుభవం 2027లో మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమం గగన్ యాన్‌ను ప్లాన్ చేయడంలో, అమలుకు పనికొస్తుందని భావిస్తోంది.

**అంతరిక్షాన్ని ఆస్వాదిస్తున్న వ్యోమగాములు**

మరోవైపు, డ్రాగన్ వ్యోమ నౌక 580 పౌండ్ల కంటే ఎక్కువ కార్గోతో భూమ్మీదకు తిరిగి వస్తుందని నాసా తెలిపింది. ఇందులో నాసా హార్డ్ వేర్, మిషన్ అంతటా నిర్వహించిన 60 కి పైగా ప్రయోగాల డేటా ఉందని పేర్కొంది. "రీహైడ్రేటెడ్ రొయ్యల కాక్ టెయిల్స్, మంచి సహచరులతో స్పేస్ స్టేషన్?లో మా చివరి కొన్ని రోజులను ఆస్వాదిస్తున్నాము" అని యాక్సియం- 4 మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్ ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**పలు పరిశోధనలు చేస్తున్న వ్యోమగాములు**

కాగా, శుభాంశు శుక్లా తోటి వ్యోమగాములకు పార్టీ ఇచ్చారు. తన వెంట తెచ్చిన క్యారెట్ హల్వా, మామిడి తాండ్ర (ఆమ్రాస్)ను వ్యోమగాములకు వడ్డించారు. అలాగే మైక్రోఆల్గే అనే సూక్ష్మజీవులపై ప్రయోగం చేశారు. వీటికి జీరో గ్రావిటీలో ఆహారం, ఆక్సిజన్, జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ విషయాన్ని యాక్సియం స్పేస్ ఒక ప్రకటనలో తెలిపింది.అలాగే వ్యోమగాముల బృందం వాయోజర్ డిస్ప్లే అధ్యయనాన్ని చేసింది. ఇది అంతరిక్ష ప్రయాణం కంటి కదలికలు, సమన్వయాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలియజేస్తుంది. అలాగే ఐఎస్ఎస్?లో మానవ రక్త ప్రవాహంపై పరీక్షలు జరిపారు. మైక్రోగ్రావిటీ, పెరిగిన కార్బన్ డయాక్సైడ్ స్థాయిలు హృదయనాళ పనితీరును ఎలా ప్రభావితం చేస్తాయో పరిశీలించారు.యాక్సియం-4 మిషన్ ద్వారా శుభాంశుతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ, టిబర్ కపు ఫ్లోరిడాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి జూన్ 25న అంతరిక్షంలోకి వెళ్లారు. 28 గంటల ప్రయాణం తర్వాత వారు ఐఎస్ఎస్‌లోకి దూసుకెళ్లారు. అక్కడ దాదాపు 60కి ప్రయోగాలు నిర్వహించారు. ఈ క్రమంలో 18 రోజుల రోదసి యాత్ర అనంతరం జూన్ 15న తిరిగి బూమ్మీదకి రానున్నారు. దాదాపు గత 2 వారాలుగా ఐఎస్ఎస్‌లో ఉన్న శుభాంశు శుక్లా ఏకంగా 96.5 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించినట్లు యాక్సియం స్పేస్ ఇటీవలే వెల్లడించింది. వ్యోమగాములు ఇప్పటివరకు దాదాపు 230 సార్లు భూమిని చుట్టి వచ్చారని స్పష్టం చేసింది.

## గోదావరికి వరద పోటు

మొదటిపేజీ తరువాయి

ఎగువ నుంచి వస్తున్న వరదతో గోదావరి పరవళ్లు తొక్కుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 10 అడుగులకు చేరుకుంది. 6 లక్షల క్యూసెక్కులు ఉన్న వరద ప్రవాహం ఆదివారం ఉదయానికి తొమ్మిది నుంచి పది లక్షల క్యూసెక్కుల వరకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.175 గేట్ల నుంచి వచ్చిననీరు వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. కోనసీమ లంక గ్రామాల ప్రజలు పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. గౌతమి గోదావరికి వరద ప్రవాహం పెరగడంతో ముక్తేశ్వరం కోటిపల్లి మధ్య మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. బంటు ప్రయాణాన్ని శుక్రవారం నిలిపివేశారు. వశిష్ట, వైనతేయ, గౌతమి నదీపాయల తీరం వెంబడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనసీమ జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.పి. గన్నవరం మండలం గంటి పెద్దపూడి వద్ద గోదావరి మధ్యలో ఉన్న ఊడిమూడిలంక, అరిగెలవారి పేట, బూర్గులంక, జి.పెదపూడిలంక గ్రామాల ప్రజలు పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. గౌతమి గోదావరి వరద ప్రవాహం పెరగడంతో ముక్తేశ్వరం కోటిపల్లి మధ్య మట్టి రహదారి కొట్టుకుపోవడంతో బంటు ప్రయాణం శుక్రవారం నిలిపివేశారు. అమలాపురం - ముక్తేశ్వరం వైపు నుంచి కోటిపల్లి ద్రాక్షారామం వైపు గోదావరిలో పంటు పై రాకపోకలు అధికారులు నిలిపి వేశారు. గోదావరిలో వరద పెరుగుతుండటంతో వశిష్ట, వైనతేయ, గౌతమి నదీపాయల తీరం వెంబడి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యంత్రాంగం హెచ్చరిస్తోంది. వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం - 3 గేట్లు ఎత్తి నీటి విడుదల**

మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శనివారం ఉదయానికి నీటిమట్టం 40.5 అడుగులకు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు శబరి నది ఉద్ధృతి వల్ల గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. రెండు రోజుల క్రితం 23 అడుగులు ఉన్న గోదావరి ప్రవాహం నేడు 40.5 అడుగులకు చేరింది. దీంతో స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు వరదనీటిలో మునిగిపోయాయి. దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద వరద ఉద్ధృతి కొనసాగుతోంది. సీత వాగు వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ వారి విగ్రహం వరద నీటిలో మునిగిపోయింది. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.

## టీటీడీలో అన్య మతస్థులున్నారు,విచారణ కొనసాగుతోంది

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి తిరుమలలో టీటీడీ, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో పాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ శ్యామలరావు , ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీలో ఉన్న అపరిష్కృత సమస్యలతో పాటు పలు అంశాలపై చర్చలు జరిపారు. ఈ మేరకు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఆనం మీడియాకు వెల్లడించారు. టీటీడీ చైర్మన్, ఈఓ, ఇతర అధికారులతో కలిసి సమీక్ష చేశామని ఆయన చెప్పారు.గతంలో సీఎం చంద్రబాబు నిర్వహించిన సమీక్షలో ఆలయాలకు చెందిన కొన్ని సమస్యలు వచ్చాయని ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయా సమస్యలపై చర్చించి రావాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఇవాళ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. 9 శాతం కామన్‌గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాలని నిబంధనలు ఉన్నట్లు వివరించారు. గతంలో 5 శాతం ఉన్న దాన్ని 9 శాతానికి పెంచామని వెల్లడించారు.నిరుద్యోగులుగా ఉన్న అర్చకులకు భృతి ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పినట్లు ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. ఈ మేరకు రాష్ట్రంలో 590 మంది వేదపండితులు నిరుద్యోగులుగా ఉన్నారని చెప్పారు. వారికి రూ.3000లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా టీటీడీ కాలేజ్, పాఠశాలల్లో 192 పోస్టుల భర్తీపై చర్చించినట్లు వివరించారు. మరోవైపు శ్రీవాణి ట్రస్టు నిధులపై నిర్ణయం తీసుకుంటామని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చెప్పిందన్నారు. దుర్గగుడికి మరో రోడ్డు వేసేందుకు టీటీడీ సహకారం కావాలని ఆనం రామనారాయణరెడ్డి కోరారు.విచారణ కొనసాగుతోంది : తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్య మతస్థులు ఉన్నారన్నది వాస్తవమని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారని ఇటీవల బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారని చెప్పారు. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో విచారణ కొనసాగుతోందని ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.అంతకుముందు ఆనం రామనారాయణరెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో మంత్రికి పండితులు వేదాశీర్వచనం అందజేశారు. చైర్మన్ బీఆర్ నాయుడు స్వామి వారి శేషవస్త్రంతో ఆయణ్ని సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## అమెరికా స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యానికి మార్గదర్శిగా, నిరంతర ఆవిష్కరణలతో అమెరికా.. ప్రపంచ దృక్కోణాన్ని మార్చిందని చెప్పారు. 2008లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్‌లో అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఏర్పాటైందని గుర్తుచేశారు. భారతదేశంతో దౌత్యపరమైన సంబంధాలను మెరుగుపరుచుకోవడంలో అమెరికా ఎంతో నిబద్ధతను ప్రదర్శించిందని, తెలుగు ప్రజలతో స్నేహపూర్వక బంధాన్ని కలిగి ఉందని చెప్పారు.హైదరాబాద్‌లోని కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ రెండు దేశాల సంస్కృతుల మధ్య, ప్రజల మధ్య సంబంధాలను పటిష్ఠపర్చడంలో వారధిగా నిలుస్తున్నారని అభినందించారు. ఐటీ, ఫార్మా, రక్షణ, తయారీ, ఏరోస్పేస్ వంటి రంగాలకు చెందిన దాదాపు 200 అమెరికా కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయని చెప్పారు. తెలంగాణను 2035 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి, తెలంగాణ రైజింగ్ దార్శనికతకు తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఇందుకు అమెరికన్ల మద్దతు కూడా కావాలని సీఎం కోరారు. జాతీయ స్థాయిలో పరస్పర విశ్వాసం, విలువల ఆధారంగా అమెరికా-భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందని చెప్పారు. 'ఒక్కటిగా ఉంటే మరింత బలంగా ఎదగగలమని నేను నమ్ముతా. హైదరాబాద్ మరింత పురోభివృద్ధి సాధించాలని, అమెరికా నుంచి తెలంగాణకు అత్యధిక పెట్టుబడులు రావాలని కోరుకుంటున్నా' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## హైడ్రా చర్యలతో హైదరాబాద్‌లో తీరనున్న నీటిసమస్య!

ఆరు చెరువులను పరిరక్షించడమే కాదు డిసెంబర్‌లోపు పూర్తి స్థాయిలో వర్షపు నీటిని నిల్వ చేస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది హైడ్రా. అదే నెరవేరితే రాజధానిలోని నీటి వనరులకు మంచి రోజులు మొదలైనట్లే. యుద్ధ ప్రాతిపదికన మొదలైన చెరువుల పునరుద్ధరణ ఎప్పుడెప్పుడు పూర్తవుతుందా అని హైదరాబాద్ నగరవాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కబ్జా కోరల్లో చిక్కుకున్న చెరువులను రక్షించడమే కాక వాటి పూర్వ వైభవానికి హైడ్రా తీసుకుంటున్న చర్యలు మరిన్ని చెరువుల పునరుజ్జీవనానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో కూకట్‌పల్లి నల్లచెరువు, ఉప్పల్ నల్లచెరువు, మాదాపూర్ సున్నం చెరువుల పూర్వ స్థితికి హైడ్రా ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ఫలితంగా ఏం ప్రయోజనం కల్గనుందో ఈ కథనంలో తెలుసుకుందాం.కబ్జా కోరల్లో చిక్కి విలవిలలాడుతున్న కూకట్‌పల్లి నల్ల చెరువును కూడా హైడ్రా విడిపించింది. 29.58 ఎకరాల విస్తీర్ణం కలిగిన నల్లచెరువులో 15 ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. దాంతో నీటిపారుదల, రెవెన్యూ శాఖలతో కలిసి హైడ్రా డ్రోన్ సర్వే నిర్వహించింది. శాటిలైట్ మ్యాప్‌లు, సర్వే నివేదికల ఆధారంగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోని అక్రమ నిర్మాణాలను గుర్తించింది. బఫర్‌జోన్‌లోని 4 ఎకరాల్లో 50కిపైగా పక్కా భవనాలు, అపార్ట్ మెంట్లు, ఎఫ్‌టీఎల్‌లోని 3 ఎకరాల్లో 25 భవనాలు, 16 వాణిజ్య అవసరాల కోసం షెడ్లు నిర్మించినట్లు గుర్తించింది.

**నల్లచెరువుకు పూర్వస్థితి :** జనాలు ఉండే వాటిని మినహాయించి అనధికారిక నిర్మాణాలన్ని కూల్చివేసింది. దీంతో మళ్లీ చెరువు పూర్వ స్థితికి చేరుకుంది. అన్యాక్రాంతమైన 15.26 ఎకరాలు తిరిగి చెరువు పరిధిలోకి వచ్చాయి. దీంతో చెరువు పూర్తి స్థాయి నీటి మట్టం ఉండేలా హైడ్రా పూడికతీత పనులు చేపట్టింది. డీపీఆర్? ప్రకారం అత్యంత సుందరంగా నల్లచెరువును తీర్చిదిద్దే పనులు జోరుగా సాగుతున్నాయి. కూకట్‌పల్లి నల్లచెరువును పూర్వస్థితికి తీసుకొచ్చేందుకు హైడ్రా చేస్తున్న కృషిని స్థానికులు అభినందిస్తున్నారు."నల్లచెరువును సుందరీకరణం చేయడం వల్ల చాలా మంచి వాతావరణం ఏర్పడింది. పిల్లలు ఆడుకోవడానికి కూడా వాతవరణం బాగుంది.చెరువును అభివృద్ధి చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉంది" - కూకట్‌పల్లి వాసులు.

**సన్నంచెరువుపై కబ్జారాయుళ్ల కన్ను :**

ఆక్రమణలతో పాటు నీటి దందాకు కేంద్రంగా నిలిచిన మాదాపూర్‌లోని సున్నం చెరువు కూడా పూర్వవైభవాన్ని సంతరించుకోబోతుంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్, గుట్టల బేగంపేట గ్రామాల మధ్య ఉన్న సున్నంచెరువు వాస్తవ విస్తీర్ణం 32 ఎకరాలు. చుట్టూ జనావాసాలు పెరగడం, భూముల ధర కోట్లలో పలకడంతో కబ్జారాయుళ్ల కన్ను సన్నంచెరువుపై పడింది. కాలక్రమేనా 15 ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురైంది. ఆక్రమణదారులు బహుళ అంతస్తుల భవనాలతోపాటు తాత్కాలిక షెడ్లను నిర్మించి వ్యాపార కార్యకలాపాలు మొదలు పెట్టారు. అలాగే నగర ప్రజల నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని సున్నం చెరువు కేంద్రంగా పలువురు ట్యాంకర్ల యజమానులు నీటిదందాకు తెరతీశారు. విచ్చలవిడిగా బోరుబావులు తవ్వడంతో పాటు చెరువులోని నీటిని అక్రమంగా తరలిస్తూ ఏళ్ల తరబడి సొమ్ము చేసుకున్నారు. ఓ వైపు భూఆక్రమణలు, మరోవైపు నీటి దందాతో సున్నంచెరువు ఆనవాళ్లే లేకుండా పోయాయి. గతంలో నల్లెచరువు అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కట్ట నిర్మించారు. అది కూడా ఆక్రమణల పాలైంది. కట్ట అవతలివైపు ఉన్న ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో కూడా జోరుగా ఆక్రమణలు జరిగాయి.

**అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం :** హైదరాబాద్ నగరంలో వరద నివారణ తగ్గాలంటే చెరువులను అభివృద్ధి చేయడమే మార్గమంటోన్న హైడ్రా రాబేయే రెండేళ్లలో మరిన్ని చెరువులకు ప్రాణం పోసేలా ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. చెరువుల పునరుద్దరణ కోసం కార్పొరేట్ సంస్థలు ముందుకొస్తున్నాయని చెబుతోన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సదుద్దేశంతో వచ్చే వారిని ఆహ్వానిస్తామని చెబుతున్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఆరు చెరువులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వేరయ్య.....భూ లీలలు వేరు రీ సర్వేలు పరిష్కారం

**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేనన్యూస్, జూలై 12 :** ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లికి చెందిన రైతు కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. కారణం, తాను కొనుగోలు చేసిన ఎకరంన్నర భూమి అదే గ్రామానికి చెందిన వేరేవారి రికార్డులో నమోదు కావడం. దీనిపై ఏండ్లుగా అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేకపోవడంతో మనస్తాపం చెందాడు. అంతకుముందు జోగులాంబ గద్వాల జిల్లాలో 'సర్కారు భూమితో పాటు నా మూడెకరాల భూమి కూడా కబ్జా చేశారంటూ' వ్యవసాయ భూమిలోనే ఓ రైతు పురుగుల మందు తాగాడు. తమ భూములకు హక్కులు కల్పించాలంటూ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో ఒకటో తేదీ నుంచి రైతులు నిరాహార దీక్షలకు దిగారు. 2018 మే నుంచి ఈ గ్రామానికి చెందిన రైతుల హక్కులు గల్లంతయ్యాయి. ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో భూ సమస్యలతో సావాసం చేస్తున్న రైతులు కోకొల్లలు. ధరణి లోపాలు, అధికారుల తప్పిదాలతో లక్షలాది మంది అన్నదాతలు పాసుబుక్కులు పట్టుకుని రెవెన్యూ కార్యాలయాలు, ప్రజావాణిల చుట్టూ తిరుగుతున్నారు. గత సర్కార్ ధరణి పేరుతో రైతుల్ని ఆగం చేసిందని చెప్పి ప్రస్తుత సర్కార్ భూభారతి తెచ్చి నెలలు దాటినా సమస్యలు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. నెలల తరబడి మూడు విడతలుగా రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో జనం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు తొమ్మిది లక్షల దరఖాస్తులు వచ్చాయి. భూ భారతి చట్టం ఆధారంగా అర్హత గలిగిన వాటిని ఆగస్టు పదిహేను నాటికి పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు ఏడు లక్షలా 98 వేల దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తయినట్టు సమాచారం. ధరణిలో కాస్తుకాలం లేదు, భూ భారతిలోనూ అంతే. దీన్ని పునరుద్ధరించాలనే డిమాండ్ ఉంది. అయితే గతంలో దరఖాస్తు చేసుకుంటే నోటీసులు జారీచేయడం, విచారణకు ఆదేశించడం, అప్పీళ్ల వ్యవస్థ అందుబాటులో




ఉండకపోయేది. ఆ అవకాశం భూభారతి కల్పించింది. కిందిస్థాయిలో పరిష్కారంకాకుంటే పైన ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉంది. ఇదే తమ గొప్పతనంగా ప్రభుత్వనేతలు ప్రచారం చేసుకుంటున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. పలుకుబడి ఉన్నవారి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని, కిందిస్థాయి రైతులను పట్టించు కోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య గోడు చెప్పుకోవడానికి ప్రజావాణికి వచ్చిన అక్కడే కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందంటే అధికార యంత్రాంగంలో ఎంతటి నిర్లక్ష్యం ఉందో ఇట్టే అర్థమవుతోంది.

గత పాలకులు సమస్య మూలాల్లోకి వెళ్లకుండా పైపైనే చట్టాలు మార్చుకుంటూ వచ్చిన ఫలితంగానే రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నది వ్యవసాయ నిపుణులు చెబుతున్న మాట. కొన్ని ప్రాంతాల్లో ఒక సర్వే నెంబర్‌లో వాస్తవంగా ఉన్న భూమికి, రికార్డుల్లో ఉన్న భూమికి మధ్య వ్యత్యాసం ఉంటున్నది. ఆర్ఎస్ఆర్ (రెవెన్యూ సెటిల్మెంట్ రిజిస్టర్)లో ఉన్న తేడాలను సవరించాల్సి ఉన్నది. కొంతమంది రైతుల వద్ద భూమి ఉన్నా పట్టా లేకపోగా రికార్డుల్లో పేరు నమోదు కాదు. కొంతమందికి రికార్డ్‌లో పేరు, పట్టా ఉన్నా చేతిలో భూముండదు. అనేక మంది రైతుల వద్ద పట్టాలో ఉన్నంత భూమి ఫీల్డ్‌లో ఉండదు. ఎందుకుండదో ఎవరికీ తెలియదు. ఏకంగా సర్వే నెంబర్లే మాయమైన ఉదంతాలనేకం. ఇంకా బడాబాబులు ప్రభుత్వ భూములు కబ్జాచేశారన్న ఆరోపణలు కూడా బలంగానే వినిపిస్తున్నాయి. కొంతమంది పెద్దల చేతుల్లో ఎక్కువ భూమి ఉందని, రికార్డుల్లో అంత ఉండదనే చర్చలు కూడా నడుస్తున్నాయి. అలాగే ఆదివాసులు సాగుచేసుకుంటున్న భూముల హద్దులకు సంబంధించి కూడా కొన్నేండ్లుగా గొడవలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని పరిష్కరించడానికి ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు శూన్యం.

భూ సమస్యలకు సంబంధించి రోగం ఒకటైతే మందు మరొకటిస్తున్నారు పాలకులు. దీనివల్ల తెలంగాణలో భూవివాదాలు తీరకపోగా రోజురోజుకూ పెరుగుతున్నాయి. భూముల ధరలకు రెక్కలు రావటంతో ఘర్షణలకు దారి తీస్తున్నాయి. కోర్టులకు వచ్చే కేసుల్లో అత్యధికంగా భూవివాదాలే ఉంటున్నాయి. ఏ రూపంలోనైనా భూ సమస్యలు, తగదాలు పెరడానికి పరోక్షంగా పాలకులే కారణమవ్వడం ఆందోళన కలిగించే అంశం. తెలంగాణలో భూ సర్వే జరిగి డెబ్బయి ఏండ్లకు పైనే అయింది. మరోసారి సమగ్ర భూసర్వే జరగడమే మంచిదన్న అభిప్రాయం వ్యవసాయవేత్తల నుంచి వస్తున్నది. సమగ్ర భూ సర్వే జరిగితే అనేక భూవివాదాలు సమసిపోతాయని రైతు సంఘాల అభిప్రాయం కూడా. ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తే భూవివాద రహిత తెలంగాణను చూడొచ్చు.

# ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు కల నెరవేరేదెప్పుడో ?

**ఆదిలాబాద్ జిల్లా జూలై 12 ( తెలంగాణ సేన న్యూస్):-** దేశంలో ఉన్నత విద్యాసంస్థల స్థాపనకు అనువైన ప్రాంతాల అధ్యయనానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నియమించిన ప్రొఫెసర్ల కమిటీ ఆదిలాబాద్ ప్రాంతంలో ఉన్నత విద్య సంస్థల ఏర్పాటుకు అనువైన అవకాశాలు పూర్తి స్థాయిలో ఉన్నట్లు ప్రకటించిన కూడా దశాబ్దాలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు కాకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని పాత పది జిల్లాల్లో యూనివర్సిటీ లేని ఏకైక జిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిలిచింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహజసిద్ధ ప్రకృతి వనరులకు, అడవులకు, భిన్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రసిద్ధి. సింగరేణి బొగ్గు గనులు, సున్నపురాయి, కాగితపు పరిశ్రమ, మాంగనీస్ గనులు విస్తరించాయి. పెన్ గంగా, గోదావరి, ప్రాణహిత, పెద్దవాగు నదులున్నాయి. మూడు కాలాల్లో నమోదయ్యే భిన్నమైన వాతావరణ స్థితిగతులు పరిశోధనలకు నెలవు. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కల్గిన చదువుల తల్లి సరస్వతి దేవి కొలువైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం లేకపోవడంతో ఈ ప్రాంత వాసులు ఉన్నత చదువుల కోసం అష్టకష్టాల నడుమ ఉమ్మడి జిల్లాను దాటి వేరే జిల్లాలకు వెళ్తున్నారు. మరికొంత మంది ఆర్థికభారం, దూరభారం వల్ల మధ్యలోనే చదువులకు స్వస్తి పలుకుతున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల లో అంబేద్కర్ విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రాలు, దూర విద్యాకేంద్రాల ద్వారా పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయే తప్పితే పూర్తిస్థాయి పీజీ కోర్సుల కళాశాలలు లేకపోవడం ఉన్నత చదువుకు ప్రతికూలంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత వాసులకు ఉన్నత చదువులకే కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

**చేజారిన గిరిజన వర్సిటీ......**

అత్యంత వెనుకబడిన జిల్లాగా పేరున్న ఉమ్మడి జిల్లాల్లో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉండడం, సుమారు మూడు లక్షల యాభై వేలకు పైగా గిరిజనులు ఉండడం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భౌగోళికంగా మహారాష్ట్ర, ఛత్తీషగఢ్ లతో సరిహద్దును పంచుకోవడం, జిల్లా గుండా జాతీయరహదారి 44 తో పాటు ఇతర రహదారులు వెళ్లడం, దక్షిణ మధ్య రైల్వే లైన్ జిల్లా నుండి వెళ్లడం, యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూములు ఉన్నప్పటికీ గిరిజన విశ్వవిద్యాలయం జిల్లాలో ఏర్పాటు చేయించడంలో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2008 లో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి



ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అదే సంవత్సరం నవంబర్ 17 న జీవో 797 ను విడుదల చేసింది. అప్పట్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు 2011 ఆగస్టు 27 న జీవో 783 ని జారీ చేసింది. దీంతో జిల్లా, ఐటీడీఏ అధికార యంత్రాంగం ఉట్నూర్ లో యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూమిని గుర్తించింది. ఆతర్వాత జరిగిన పరిణామాల వల్ల ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు కావాల్సిన యూనివర్సిటీ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ములుగు జిల్లాకు తరలించుకుపోయారు. ఉట్నూర్ లో ఏర్పాటు కావాల్సిన గిరిజన విశ్వవిద్యాలయంను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే ములుగు జిల్లాకు తరలిపోయిందని గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఉద్యమాలు చేసినా ఈ ప్రాంత ఆదివాసీ, గిరిజన సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు, విద్యావేత్తలు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పీజీ కాలేజీ మూసివేత, ఊసేలేని ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు.....**

శ్యామ్ పిట్రోడా నేతృత్వంలోని నాలెడ్జ్ కమిషన్ సిపార్సుల మేరకు ప్రతి జిల్లాలో విశ్వవిద్యాలయలు ఏర్పాటు చేయాలని గతంలో కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ పట్టణాన్ని ఎంపిక చేశారు. దీనికి కారణం అప్పటికే కాకతీయ యూనివర్సిటీ కి అనుబంధంగా పీజీ కళాశాల భవనం ఉండటం, సుమారు 25 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్న ఈ భవనంలో వసతులు, సౌకర్యాలకు కొదవలేకపోవడం సమీపంలో మరింత ప్రభుత్వ స్థలం ఉండటం వలన యూనివర్సిటీ ని ఏర్పాటు చేయవచ్చని భావించి మొదటి విడతగా 55 కోట్లు నిధులను కేటాయించారు. అప్పటి ప్రభుత్వ సిఫార్సుతో శ్రీ. జ్ఞాన సరస్వతి అమ్మవారి పేరుతో సరస్వతి విశ్వవిద్యాలయం అని పేరును సైతం ప్రకటించారు. కానీ ఆ సమయంలో రాష్ట్ర విభజన జరగడంతో యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన అర్ధాంతరంగా నిలిచిపోయింది. సుమారు రెండు దశాబ్దాల పాటు నిర్మల్ కేంద్రంగా నడిచిన కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ప్రభుత్వ పీజీ కాలేజీ సైతం ప్రస్తుతం మూతపడింది. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఒకే ఒక పీజీ సెంటర్ కూడా మూతపడింది.

**అటకెక్కిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు జీవో...**

హైదరాబాద్ జేఎన్‌టీయూ కు అనుబంధంగా ఆదిలాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు గత ప్రభుత్వం జీవో నంబర్ 67 ను విడుదల చేసింది. కళాశాల ఏర్పాటు అవుతుందన్న తరుణంలో స్థల సేకరణ జరగక అది మరుగున పడింది. అ తర్వాత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కళాశాల ఏర్పాటు ప్రతిపాదన మరుగునపడిపోయింది.

**యూనివర్సిటీ ఏర్పాటు డిమాండ్ కు పెరుగుతున్న మద్దతు.......**

నిర్మల్ కు చెందిన విద్యావేత్త, సామాజిక కార్యకర్త నంగే శ్రీనివాస్ శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితిని ఏర్పాటు చేసి గత కొన్నేళ్లుగా సరస్వతీ విశ్వవిద్యాలయం పేరుతో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఇప్పటికే పలుమార్లు ఉన్నత అధికారులను, కేంద్ర, రాష్ట్ర ప్రజా ప్రతినిధులను కలిసి యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. ఇటీవలే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రముఖ పత్రిక ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకత పై విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నేతలతో చర్చా వేదిక ను నిర్వహించింది. ఈ చర్చా వేదికలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో యూనివర్సిటీ ఏర్పాటు కావాల్సిందే అని తెలిపారు. చర్చా వేదిక అనంతరం విద్యావేత్త, సామాజిక కార్యకర్త బద్దం పురుషోత్తం రెడ్డి సారథ్యంలో యూనివర్సిటీ సాధన జేఏసీ ని ఏర్పాటు చేసింది. వీరు త్వరలోనే తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# టి యు జె ఏ సి నూతన చైర్మన్ గా సుల్తాన్ యాదగిరి

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## - కాసోజు శంకమ్మ

## -టి యు జె ఏ సి నూతన రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం



**హైదరాబాద్, తెలంగాణ సేన :** తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని అమరుడు శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నూతన రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలంలో 4 గదులని నిర్మించి ఇవ్వాలి. అదేవిధంగా రూ. 30 వేల పెన్షన్ ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. నూతన రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది.టియుజె ఏ సి చైర్మన్ సుల్తాన్ యాదగిరి నూతన కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి బత్తుల సోమన్న రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శులు గా బత్తుల సోమన్న, క్రిస్టోఫర్, ఉపాధ్యక్షులుగా ఎస్ డి రషీద్, స్వరూప రాణి, మల్గా యాదయ్య, సెక్రటరీ లుగా మోత్కూరి మల్లేష్, అంబాలా రామారావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కోతి మాధవి రెడ్డి, కళాకారుల విభాగం అధ్యక్షులు గా డోలక్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఫకృద్దీన్,జర్నలిస్ట్ విభాగం అధ్యక్షులు పుట్టారాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కే రాజేంద్ర ప్రసాద్, గుండమల్ల శ్రీనివాస్, టి యు జేఏసీ కోశాదిగారి గంగి రాజు,ఆర్టీసీ విభాగం జానకి, విద్యార్థి విభాగం నాయకురాలు శిరీష మరో 50 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవటం జరిగింది.


# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపిలో చేరిన నాయకులు..



**తెలంగాణసేన :** మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు కార్యాలయంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ సమక్షంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నుండి సిద్ధి నవీన్ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ నుండి నరెడ్ల శ్రీ వర్ధన్ రెడ్డి, ఎర్రవడ యాదగిరి, పదో వార్డు నాయకులు తుం గోపి లు బిజెపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య మాజీ జడ్పిటిసి, బిజెపి సీనియర్ నాయకులు నత్తి మల్లేశం ముదిరాజ్, మనోహరాబాద్ సాయి,బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, కొ-కన్వీనర్ ఎల్కంటి సురేష్, గజ్వేల్ రూరల్ మండలం అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, బిజెపి నాయకులు కుమ్మరి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జ నారాయణ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు

## బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**వరంగల్ తెలంగాణ సేన:** వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో కాకతీయ యూనివర్సిటీ ఎస్పై బొజ్జ రవీందర్ తండ్రి బొజ్జ నారాయణ (రిట్కెర్డ్ ఏ ఎస్ ఐ)దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు బొమ్మగాని యాదగిరి గౌడ్ లు పాల్గొని నారాయణ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మరియు గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, బీసీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు నాసు సుధాకర్ ముదిరాజ్, మేరుగు బాబు యాదవ్, అర్శ సదానందం తుపాకుల రవి ముదిరాజ్, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, మారపాక రమేష్ ముదిరాజ్ లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

## కోళ్ల జహంగీర్.అకాల మరణంతో దీనస్థితిలో కుటుంబం

## బీచ్ మహేల్లా ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారం తో




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్,జులై 12 :** కోళ్ల జహంగీర్ అకాల మరణం తో కుటుంబ పరిస్థితి దీనంగా మారిందని తనతో చదువుకున్న మిత్రులు ఆర్థికంగా చేయూతరించారు. శనివారం పట్టణం లోని ఇందిర నగర్ కు చెందిన,కోళ్ల జహంగీర్ అనారోగ్యం తొ మృతి చెందడం తొ,అతడితో కలిసి చదువుకున్న బీచ్ మహేల్లా ప్రభుత్వ పాఠశాల లో మిత్రులు,రూ.20.వేల నగదు తొ పాటు,25, కిలోల బియ్యం అందజేశారు. సందర్బంగా బీచ్ మహేల్లా పాఠశాల ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ,నిరు పేద కుటుంబం,అయిన కోళ్ల జహంగీర్ అకాల మృతి కలిచి వేసిందని అన్నారు.రెక్కాడితే డొక్కాడని పరిస్థితి లో అతడి నలుగురు పిల్లలు పరిస్థితి దీనంగా ఉందని గమనించి ఆర్థిక,సహాయం అందజేయడం జరిగిందని, అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన, తర్వాత చదువుకున్న మిత్రులకు అందరికి ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు.అలాగే భవిష్యత్తులో కూడ వారి కుటుంబానికి అండగా ఉంటామనిహామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ సభ్యులు సుమన్,రమేష్,విజయ్ కుమార్ జాలిగం విగ్నేష్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్,రాజు కుమార్ సంతోష్,రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఏడీఈ శివ దుర్గాప్రసాద్ కు అభినందనలు



**బన్సీలాల్ పేట్, జూలై 12 :** యోగ సింధూర్ ఆరోగ్య భారత్ ఉద్యమం నిర్వహించి, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు సాధించిన విద్యుత్ సరఫరా శాఖా ఏడీఈ శివ దుర్గాప్రసాద్ ను సికింద్రాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గోపయ్య సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ యోగ ఉద్యమం లక్ష మందికి పైగా ప్రజల యోగ సాధనతో ఆరోగ్య చైతన్యాన్ని ప్రేరేపించడమే కాకుండా, దేశభక్తిని పెంపొంది ంచడంలోనూ గొప్ప విజయాన్ని సాధించిందని, దానికి సారధ్యం వహించిన కమిటీ అధ్యక్షులు కె.శివ దుర్గాప్రసాద్ అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడారు.

# నేడు స్వర్ణ గిరి దేవస్థాన గిరి ప్రదక్షిణ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 12 :** వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం, శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని స్వర్ణ గిరిలో ఆదివారం గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, దేవస్థానం పరిపాలన విభాగం ఒక ప్రకటనలో తెలిపారు. గిరి ప్రదక్షణ కు హిందూ సాంప్రదాయ దుస్తులతో ఉదయం 6 గంటలకు పాదాల వద్దకు హాజరుకావాలని కోరారు. తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణ గిరి దేవస్థానంలో ఆదివారం వేకువ జామున భక్త జనులు చేరుకోవాలని సూచించారు. ప్రదక్షణ లో ముఖ్యంగా మహిళలకు అత్యంత ప్రాధాన్యత కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు కోలాట బృందాలతో గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించ బడ నున్నట్లు తెలిపారు. మహిళా భక్తులు 10 నుంచి 12 , 20 మంది ఒకే రకం చీరలను ధరించి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కోలాటంలో ఎవరి కోలలు చీరలు వారే తెచ్చుకోవాలని, ప్రతి గ్రూపుకు వేరు వేరు రంగుల చీరలకు 10 నుంచి 20 మంది మహిళలు ఎంచు కోవాలన్నారు. మహిళలందరిచే కోలాటాలతో గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుంది అని, చిన్న పిల్లలకు శ్రీకృష్ణుడు ,శ్రీరాముడు , వెంకటేశ్వర స్వామి, సత్య భామల వేషధారణలు ఇతర వేషధారణలతో పిల్లలను తీసుకురావాలని తెలిపారు.

# ప్రజలకు చేరువ గా ఫ్రెండ్లీ పోలీస్ సేవలు

## బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ సందర్శన లో

## రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూలై 12 :** ప్రజలతో సత్సంబంధాలు కలిగి స్నేహపూర్వకంగా సేవలు అందించడమే ఫ్రెండ్లీ పోలీస్ ఉద్దేశమని రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు వెల్లడించారు. శనివారం భువనగిరి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అక్షాంక్ష్ యాదవ్ , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే రాహుల్ రెడ్డి లు జిల్లాలోని బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. సందర్భంగా పోలీస్ స్టేషన్ పని తీరును సమీక్షించారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ , నిజాయితీతో ప్రజలకు సత్వర సేవలు అందించడం, స్నేహపూర్వకంగా మేలగడం ముఖ్యం అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారి పట్ల మర్యాద.

# మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాదిగ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందే




**తెలంగాణ సేన న్యూస్ /అంబర్పేట్ నియోజకవర్గం :** అంబేద్కర్ విగ్రహం శ్రీ రమణ చౌరస్తా.బంజారాహిల్స్ ఎన్బిటి నగర్ లో మాదిగల ఆత్మగౌరవ చిహ్నం అయిన ఎమ్మార్పీఎస్ జెండాను నిర్మించుకొనుటకు గద్దె కట్టుకొనగా హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి అకారణంగా తొలగించినందుకు నిరసనగా,మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అంబర్పేట్ లోని శ్రీ రమణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమాన్ని జాతీయ నాయకులు ఎడవల్లి యాదయ్య మాదిగ గారు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా %మీరా% జిల్లా అధ్యక్షులు %ఎం% నరసింహారావు మాదిగ హాజరై రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడుతూ. 30 ఏళ్లుగా %వీ=రా% సమాజంలో ఉన్న అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వర్గాల ప్రాంతాల ప్రజల కోసం పోరాడుతున్నదని, ఇలాంటి సామాజిక ఉద్యమాలకు నిలువెత్తు నిదర్శనమైనటువంటి మాదిగ జెండాను నిర్మించుకుంటున్నటువంటి సందర్భంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ ప్రథమ పౌరురాలుగా వ్యవహరిస్తూ తన అనుచరులతో మాదిగ జెండా దిమ్మెను కూలగొట్టించడం సరికాదని, తక్షణమే గద్వాల్ విజయలక్ష్మి మాదిగ ప్రజలకు క్షమాపణ చెప్పి వారే ఎమ్మార్పీఎస్ దిమ్మెను స్వయంగా నిర్మించాలని. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ మాదిగల సెగ తాకక తప్పదని త్యాగాలతో కూడిన మాదిగ జాతిని అవమానపరచడం తగదని వెంటనే మేయర్ పదవి నుంచి ఆమెను తొలగించాలని డిమాండ్ చేశారు.. దిమ్మెను మరల తిరిగి నిర్మించకుంటే దక్షిణ భారతదేశం మొత్తం ఏకమై నిరసన తెలియజేస్తామని తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి మరొక అతిథులుగా ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంగారెడ్డి జిల్లా కో-ఇంచార్జ్ చెడిపల్లి రఘువరన్ మాదిగ తో పాటు ఆర్‌టిఐ తెలంగాణ అధ్యక్షులు బందెల యాదగిరి మరియు నాయకులు,సీనియర్ నాయకులు వంగూరి ప్రసాద్ మాదిగ,మిరియాల అరుణ్ మాదిగ,నర్స దాసు మాదిగ, వేముల నర్సింగ్ రావు మాదిగ, దుబ్బల మహేందర్ మాదిగ, జిల్లా ప్రశాంత్ మాదిగ,బండిపెల్లి మల్లేష్ మాదిగ,శేఖర్ మాదిగ,రమేష్ మాదిగ,మరియు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం భావితరాలకు నేటితరానికి దిక్సూచి అంబేద్కర్ గోష్టి




**తెలంగాణ సేన న్యూస్ /అందోల్** నియోజకవర్గం :జోగిపేట్ గ్రామాలలో అంబేద్కర్ వాదం బలపరచండిశనివారం జోగిపేట్ అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ వాదం పై చర్చ గోష్టి కార్య క్రమం నిర్వయించడం జరిగింది.పి.మొగులయ్య అధ్యక్షతన నిర్వహించడం అయినది.మరియు బిక్షపతి సార్ లక్ష్మణ్ సార్.శంకరయ్యలు మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో అంబేద్కర్ వాదం పై సమావేశాలు నిర్వహించాలి. అంబేద్కర్ జీవిత చరిత్ర బుక్స్ చదవాలి రాజ్యాంగం బుక్స్ ప్రతి గ్రామంలో ప్రతి యువకులు చదవాలి. అంబేద్కర్ విగ్రహాలను ఎవరు అవమానించిన కఠినంగా శిక్షించాలని. భారత రాజ్యాంగం భావితరాలకు నేటితరానికి దిక్సూచి ఉండాలని . రాబోవు రోజుల్లో నియోజకవర్గ కేంద్రంలో పెద్ద ఎత్తున అంబేద్కర్ వాదంపై చర్చావేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యోగులను యువకులను మహిళలను అందరిని సమీకరించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి జోగ్యల్ల రాజు పట్టణ గౌరవ అధ్యక్షులు భుజంగరావు, పోచయ్య, మహేందర్, అరవింద్ కుమార్ లక్ష్మణ్, కుమార్, మహేష్, సాయి కుమార్, రేవంత్, రాజు, శ్రీనివాస్, దేవదాస్, వికాస్, మహేష్, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిని సన్మానించిన వోడితల ప్రణవ్..



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి** జూలై 12బీఇటీవల ఉద్యోగ పదవి విరమణ పొందిన కటుకూరి మల్లారెడ్డిని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సన్మానించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీలో మల్లారెడ్డి నివాసంకి వెళ్లి ప్రణవ్ బాబు మల్లారెడ్డికి బొకే అందజేసి శాలువాతో శనివారం సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విద్యా, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థలో 1992 లో ఉద్యోగంలో చేరిన మల్లా రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్ గా హుజురాబాద్ ప్రాంతంలో 30 ఏళ్ళ పాటు విధులు నిర్వర్తించారన్నారు. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతి పొంది సిరిసిల్ల, జగిత్యాల సబ్ డివిజన్లో పని చేసి జూన్ 30 న పదవి విరమణ పొందారన్నారు. జర్నలిజంపై ఉన్న మక్కువతో అంతకుముందు కొన్నేళ్లపాటు రిపోర్టర్ గా పని చేసి వార్త మల్లన్న గా ఈ ప్రాంతానికి సుపరిచితుడయ్యారు. విరమణ ఉద్యోగానికే తప్ప ప్రజా సేవకు కాదని, భవిష్యత్తులో ప్రజాసేవ చేసే అవకాశం వస్తుందని ఆకాంక్షించారు.

# మైనర్ బాలుడిపై కాకిలా దౌర్జన్యం




**తెలంగాణ సేన న్యూస్ /సోమాజిగూడ ప్రెస్:** ఖైరతాబాద్ నియోజకవర్గ.విషయం: –మైనర్ బాలుడిపై జూబ్లీహిల్స్ పోలీసుల థర్డ్ డిగ్రీ వల్ల, నడవలేని స్థితిలో బాలుడు అని ఆరోపణలు చేస్తూ, మా బాలుడి జీవితాన్ని కాపాడాలని కోరుతూ మీడియా మిత్రులందరూ ఈ విషయాన్ని ప్రపంచానికి తెలియజేయాలి. దగ్గుపాటి రాంబాబు, కనక దుర్గ మాట్లాడుతూ :– అజిత్ కుమార్ శర్మ మా కుమారుడు. మేము లక్ష్మీ నరసింహ నగర్ లో నివాసం ఉంటున్నాము. మాకు ముగ్గురు పిల్లలు. అజిత్ అందరిలో పెద్దవాడు. యూసఫగూడ ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్నాడు. డిసెంబర్ 15, 2024 న నాకు పోలీస్ లు నుండి కాల్ వచ్చి విషయం చెప్పగా కేసు బుక్ చేసి కోర్ట్ లో సబ్మిట్ చేయమని చెప్పాను. ఆ సమయం లో నేను అవుట్డోర్ షూటింగ్ లో ఉన్నాను.డిసెంబర్ 15 మధ్యాన్నం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి 17 న రాత్రి 11 గంటలకు వదిలారు..కానిస్టేబుల్ బాగా కొట్టారు. ఎస్సై లేదా వేరే వారు కొట్టలేదు. ఈ విషయం పై గత నెలలో పోలీస్ లపై పిర్యాదు చేసాను.ఇంటిదగ్గర లో రీల్స్ చేస్తుండగా వైఫై సిగ్నల్ సరిగ్గా లేదని, ఫోన్ పైకి ఎత్తిగా అక్కడ వాష్ రూమ్ లో ఉన్న రెహమాన్ బయట కు వచ్చారు. స్నానపు వీడియోలు తీస్తావా అని, తన బ్రదర్స్ కాలిద్, అలీ ఇంటి దగ్గర బాగా కొట్టారు. పోలీస్ లు మా కొడుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకుపోయారు.ఆరోగ్యం రోజు రోజుకి బాగా లేకపోవడం తో డబ్బులు లేక ఉస్మానియా ఆసుపత్రి లో చేర్పించాను. ఇలా ఆరోగ్యం బాగా లేదని.జూబ్లీహిల్స్ ఏసిపి కి ఫోటోలు పంపించారు. పీస్ లో ఎస్ ఐ ను కలవమని చెప్పారు ఏసీపీ గారు , రోజు వెళ్లగా 4 నాలుగు రోజుల తరువాత కలిశారు.. ఆసుపత్రి కోసం సహాయం చేస్తారా అని అడిగాను.ఎస్సై గారు ఎవరు కొట్టారు అని అడగగా ఎవరు కొట్టలేదు అని చెప్పారు.. 5000 లేదా 10000 వేలు ఇస్తా అన్నారు. నేను కోర్ట్ పరంగా కొట్టిన వారిపై చర్యలు కావాలి, డబ్బులు వద్దు అని చెప్పాను.తదుపరి మరల జూబ్లీహిల్స్ ఏసీపీ కి కాల్ చేస్తే, ఇంచార్జి (ఏసీపీ) బంజారా హిల్స్ కి కాల్ చేయమన్నారు. సర్ బిజీ గా ఉన్న రెండు రోజులు తర్వాత కలవమన్నారు.నడవలేని పరిస్థితి లో ఉన్న బాబు నీ ఎత్తుకొని వెళ్ళి ఏసిపి కి చూపించాను..తరువాత కలిస్తే (సీఐ)ని కలవమన్నారు. ఇక్కడ న్యాయం జరగదు అని అనుకోని ఒక లాయర్ ను కలిశాను. ఆయన సలహా మేరకు హ్యూమన్ రైట్స్ లో ఫిర్యాదు చేయమని చెప్పారు..ఈ మేరకు నేను హ్యూమన్ రైట్స్ కమిషన్ కు వెళ్ళాను అంతలో ఎస్సై,సి ఐ వెంకటేశ్వర రెడ్డి , లు కాల్ చేసి ఇంటికి రా మాట్లాడుదాం అన్నారు. ఇంటికి వచ్చిన పోలీసులు మంచిగా మాట్లాడుతూ 75 పేజీలు రిపోర్ట్స్ ఫొటోలు తీసుకున్నారు ..పోలీసులు నాతో చెప్పారు ఖలీద్ అనే వాడి వల్ల ఇదంతా జరిగింది వారి వెనకాల (అజారుద్దీన్,అనిల్ యాదవ్, నవీన్ యాదవ్– కాంగ్రెస్ లీడర్లుపెద్దలు ఉన్నారు ) నన్ను బతిమిలాడుతూ ఒక్కసారి ఎస్సై ని కాలమని చెప్పారు.. ఎస్సై గారు ఇంటి దగ్గర లో ఉన్న పీజే ఆర్ గ్రౌండ్ కి రమ్మన్నారని చెప్పారు.దవెళ్ళి ఎస్సై ని కలిసాము మావాళ్ళు ఎవరు కొట్టలేదు అని హేళనగా చెప్పడం జరిగింది.. మా బాబు ఎన్ సీ సీ లో వున్నాడు కానీ పుట్టుకతో నరాల విక్నెస్ ఉందని చెప్పడం ఆశ్చర్యంగా ఉంది డాక్టర్ చెకప్ చేయకుండా ఎలా చెప్తారు..నేను అజారుద్దీన్ నీ వెళ్ళి కలిసాము ఆయన ఇలాంటి ఘటనల్లో ఎవరికి సహకరించను, వారెవరో నాకు తెలియదు అని చెప్పారు. ఎస్సై మరియు పోలీస్ లు వచ్చి మా కాళు పట్టుకున్నారు. తప్పు అయిపోయింది. ఇలా చేస్తే మా ఉద్యోగాలు పోతాయని, పేద కుటుంబం వచ్చామని బ్రతిమాలుకున్నారు.ఆదివారం కావడంతో ఫోన్ తీసుకుంటా పోయి రీల్ చేస్తున్న క్రమంలో 5సెకండ్ల స్నానం మగ వ్యక్తి వీడియో రికార్డు అయింది వెంటనే సీరియస్ గా వార్నింగ్ ఇచ్చి మీ అంతు చూస్తా అని చెప్పారన్నారు..అందులో భాగంగా ఇదంతా జరిగింది అని చెప్పారు. తప్పు చేస్తే లా ప్రకారం చేయాలి. మూడు రోజులు మైనర్ దళిత బాలుడుని స్టేషన్ లో ఉంచుకొనే అధికారం పోలీస్ లకు ఎవరు ఇచ్చారు. కులం పేరు పెట్టి తిట్టారు, కొట్టారుపోలీస్ లు. డీసీపీ కి కూడా పిర్యాదు చేసాము.తిరిగి 17.07.2025 న అని ఇంకా రాని రోజు పెట్టి ఉస్మానియా డాక్టర్ లతో పుట్టకతో నరాల బలహీనత ఉందని దొంగ రిపోర్ట్ ఇప్పించారు అని ఆరోపణలు చేశారు. డాక్టర్ లు పోలీస్ లు కుమ్మక్కు అయ్యారని అర్థం అవుతుంది..మా డిమాండ్స్:–బాబు ముందు ఎలా ఉండేవాడో అలాగే నా బాబుని ఆరోగ్యం గా ఇవ్వాలి.. మెరుగైన వైద్యం ప్రయివేటు హాస్పటల్ లో చేయించాలి. పోలీస్ స్టేషన్ లో కొట్టిన కానిస్టేబుల్, మరియు సరిగ్గా స్పందించని ఎస్సై, సీఐ ,ఏసిపి పోలీస్ స్టేషన్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి. సస్పెండ్ చేయాలి. వాళ్ళు పోలీస్ వృత్తి కి అర్హులు కారు..ముఖ్యమంత్రి గారు దీనిపై స్పందించాలి. చర్యలు తీసుకోవాలి. లేదంటే రోడ్లపైకి వస్తాము. కోర్ట్ లకు వెళ్తాము. సుమారు 8 మంది హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో బాధితులు 1.దగ్గుబాటి రాంబాబు,2.దగ్గుబాటి కనకదుర్గ (అజితకుమార్ శర్మ తల్లిదండ్రులు),3. అజిత్ కుమార్ శర్మ, (భాదితుడు ),3. బత్తుల రామ్ ప్రసాద్, తెలంగాణ మాల సంక్షేమం, అధ్యక్షులు.4. శ్యామ్, సోషల్ యాక్టివిస్ట్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**– మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి**



**బాసర:జూలై 12:తెలంగాణ సేన న్యూస్.:** త్రిశక్తులు వెలసిన పవిత్ర బాసర క్షేత్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం బాసరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర చేరుకున్న మంత్రులకు త్రిబుల్ ఐటీ హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగత పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. టిటిడి ఆధ్వర్యంలో రూ.9.30 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు, నిర్మించిన 100 గదుల ధార్మిక వసతి గృహాలను మంత్రులు కొండా సురేఖ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే రూ.3.48 కోట్లతో నిర్మించిన కార్యనిర్వాహణ అధికారి (ఈవో) కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు.

అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టామని, భక్తుల అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, ఇతర వసతుల కోసం రూ.40 లక్షలు, అదనంగా రూ.1 కోటి మంజూరయ్యాయని పేర్కొన్నారు. వ్యాస మహర్షి తపస్సు చేసిన ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు బాసరకు వస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని వివరించారు. ఈ సంవత్సరం సమ్మక్క–సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రానున్న కృష్ణా, గోదావరి పుష్కరాల కోసం పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు, భద్రతా ఏర్పాట్లకు నిధుల కేటాయింపుతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే ఆలయానికి రెగ్యులర్ ఈవోను, అవసరమైన సిబ్బందిని నియమించనున్నట్టు వెల్లడించారు. గోదావరి పుష్కర ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతు భరోసా, సన్నబియ్యం, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. విద్యా రంగంలో పురోగతికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10వేల ప్రభుత్వ ఉపాధ్యాయులని నియమించామని వెల్లడించారు. కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, ఉద్యోగ భద్రత, మినిమమ్ వేజెస్ అందించేలా చర్యలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. విద్య, ఉపాధి, వైద్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

బాసర ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మవారి దేవాలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడం, శాస్త్రీయ వాస్తు ప్రమాణాలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం జరగడం, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన క్యూలైన్ కాంప్లెక్స్, మరిన్ని వసతి గృహాలు నిర్మించడం, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను విస్తరించడం ప్రణాళికలో భాగంగా ఉన్నాయని చెప్పారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పచ్చదనం పెంపొందింపు, పుష్కరిణి పునరుద్ధరణ, సౌర విద్యుత్ ఆధారిత విద్యుత్ వ్యవస్థ, సాంకేతికత వినియోగంతో సీసీ కెమెరాలు, డిజిటల్ డిస్ప్లేలు, ధార్మిక విద్య ప్రదర్శనలు వంటి ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, పండితులు, పురోహితుల సూచనలతో సమన్వయం చేస్తూ ఈ అభివృద్ధిని సమగ్రంగా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమాలలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# మీరూ ఇన్ స్టా రీల్స్‌కు బానిసయ్యారా?
# ఈ అలవాటును సులువుగా వదిలించే చిట్కాలివిగో..



కొంతమంది రీల్స్‌కు బానిసై.. ఈ అలవాటు నుంచి బయటపడలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారు రోజంతా ఫోన్‌లో రీల్స్ స్క్రోలింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తుంటారు. కాబట్టి ఈ అలవాటును నియంత్రించడం చాలా ముఖ్యం. మీరు కూడా సెల్ ఫోన్లో రీల్స్ చూస్తూ గంటల తరబడి గడుపుతున్నారా?.. నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రతి ఒక్కరి టైమ్‌ను, కెరీర్‌ను తినేస్తుంది. ఇందులో ఇన్‌స్టా రీల్స్ పిచ్చి నానాటికీ ముదిరిపోతుంది. రీల్స్ మోజులో ఎందరో యువత ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు. నిజానికి రీల్స్ వినోదంలో ఒక భాగం మాత్రమే. గతంలో జనం టీవీ చూస్తూ సమయం గడిపేవారు. ఇప్పుడు రీల్స్ చూస్తూ తమ సమయాన్ని గడుపుతున్నారు. కొంతమంది రీల్స్‌కు బానిసై.. ఈ అలవాటు నుంచి బయటపడలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారు రోజంతా ఫోన్‌లో రీల్స్ స్క్రోలింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తుంటారు. కాబట్టి ఈ అలవాటును నియంత్రించడం చాలా ముఖ్యం. మీరు కూడా సెల్ ఫోన్లో రీల్స్ చూస్తూ గంటల తరబడి గడుపుతున్నారా? అయితే ఈ అలవాటును మానుకోవడానికి ఈ కింది చిట్కాలను ట్రై చేయండి..

### రీల్స్ చూసే అలవాటును తగ్గించుకోవడానికి నిపుణుల చిట్కాలు..

**సమయ పరిమితి**

రీల్స్ చూడటానికి సమయ పరిమితిని నిర్ణయించుకోవాలి. కొంతమంది రీల్స్‌ను 5 నిమిషాలు చూస్తారు. కానీ మరికొందరు గంటల తరబడి రీల్స్ చూస్తూ గడుపుతారు. కాబట్టి ముందుగా సమయ పరిమితిని నిర్ణయించుకోవాలి. ఉదాహరణకు ప్రతిరోజూ 15 నుంచి 20 నిమిషాలు మాత్రమే రీల్స్ చూడాలి అనే పరిమితిని మీకు మీరే నిర్ణయించుకోవాలి. అంతకంటే ఎక్కువ రీల్స్ చూడకండి. ఫోన్‌లో సోషల్ మీడియా నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయాలి. మీ స్నేహితులు రీల్స్ షేర్ చేస్తే, సోషల్ మీడియాను మళ్లీ మళ్లీ తనిఖీ చేయాల్సి ఉంటుంది. అందుకే నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయాలి.

**కొత్త అలవాట్లను అలవర్చుకోండి**

చాలా మంది తమ ఖాళీ సమయంలో రీల్స్ చూస్తారు. కానీ రీల్స్ చూడటానికి బదులుగా, ఖాళీ సమయంలో పుస్తకాలు చదవడం, పాటలు వినడం, డ్రాయింగ్ వేయడం, ఆటలు ఆడటం వంటి కార్యకలాపాలను ప్రాక్టీస్ చేయాలి. ఇది రీల్స్ వ్యసనం నుంచి బయటపడటానికి కూడా మీకు సహాయపడుతుంది.

**మొబైల్ డేటాను ఆఫ్ చేయండి**

మీ మొబైల్ డేటాను ఎల్లప్పుడూ ఆన్‌లో ఉంచుకోకండి. ముఖ్యంగా మీరు కుటుంబం, స్నేహితులతో ఉంటే డేటాను ఆఫ్ చేసి, మీ ఫోన్‌ను మీకు దూరంగా ఉంచాలి. ఇది రీల్స్ చూడటం నివారించి, సమయాన్ని ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది.

**డిజిటల్ డిటాక్స్ సాధన చేయాలి**

వారానికి ఒక రోజు సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండండి. దీనిని డిజిటల్ డిటాక్స్ అంటారు. వారంలో ఒక రోజున, మీరు మీ మొబైల్‌కు దూరంగా ఉండాలి. ఆ రోజు మొత్తం మీ కుటుంబం లేదా స్నేహితులతో బయటకు వెళ్లి వారితో కొంత సమయాన్ని గడపండి. ఇలా చేయడం ద్వారా క్రమంగా రీల్స్, మొబైల్ వ్యసనాన్ని వదిలించుకోవచ్చు.

**ఫోన్‌ను దూరంగా ఉంచండి**

మీ ఫోన్‌ను వీలైనంత వరకు మీ నుండి దూరంగా ఉంచడానికి ప్రయత్నించండి. మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే, మీరు దాన్ని పదే పదే ఆన్ చేసి రీల్స్ చూసే అవకాశం ఉంటుంది. కాబట్టి మీ మొబైల్ ఫోన్‌ను దూరంగా ఉంచండి. అవసరమైనప్పుడు మాత్రమే దాన్ని ఉపయోగించడం అలవాటు చేసుకోండి.

# బీపీ, డయాబెటిస్ ఉన్నవారు అరటిపండ్లు తింటే ఏమవుతుంది..? నిపుణులు ఏం చెబుతున్నారంటే..



రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం.. డయాబెటిస్ అనేది ఒక జీవక్రియ రుగ్మత, దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే బాధితులకు అది తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. మనం ఏం తిన్నా, తాగినా, మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ అనే హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. కానీ, డయాబెటిస్ వచ్చినప్పుడు, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా పెరుగుతుంది. అయితే, బీపీ, షుగర్ బాధితులు అరటి పండు తింటే ఏమౌతుందో తెలుసా..? రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం..మధుమేహం లేదా ప్రీ–డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు వీలైనంత వరకు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. కానీ అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కానీ వాటిని తినడానికి ఒక మార్గం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీకు డయాబెటిస్ ఉంటే రోజుకు ఒక అరటిపండు తినవచ్చు. అయితే, అరటిపండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకోవడం మంచిది. అరటిపండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ 51. ఇతర తక్కువ మూలాలు లేదా ప్రోటీన్ వనరులతో వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. ఇది కాకుండా, ఎక్కువగా పండిన అరటిపండ్లను తినకుండా ఉండండి. అయితే, గోధుమ రంగు మచ్చలు ఉన్న చిటా అరటిపండ్లను మాత్రం తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటిపండుపై ఉన్న ఈ గుర్తులు అరటిపండులోని స్టార్చ్ సహజ చక్కెరగా మారిందని సూచిస్తాయి.. అదనపు సహజ చక్కెర మధుమేహ రోగులకు హానికరం. ఈ ప్రత్యేక విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీ ఆరోగ్యానికి హాని కలిగించకుండా అరటిపండ్లను మీ ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు.

# ఒక్క లవంగం మీ జీవితాన్నే మార్చేస్తుంది.. ఎలా అంటే?






లవంగం ఆరోగ్యానికి చాలా మంచిది. సుగంధ ద్రవ్యాలలో ఒక్కటైన దీనిని ప్రతి రోజూ ఒకటి తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయంట. ముఖ్యంగా ఇది మిమ్మల్ని ఆసుపత్రి వైపుకు మల్లకుండా చేసి మీ జీవితాన్నే ఆనందంగా మార్చుతుందంట. కాగా, అది ఎలానో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ప్రతి ఒక్కరి వంట ఇంట్లో ఉండే దినుసుల్లో లవంగాలు ఒకటి. దీనిలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయంట. అయితే ఈ లవంగాన్ని ప్రతి రోజూ ఉదయం ఒకటి నమలడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని చెబుతున్నారు వైద్య నిపుణులు. ముఖ్యంగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ శరీరానికి చాలా మేలు చేస్తాయంట.

ప్రతి రోజు ఒక లవంగాన్ని నమలడం వలన ఇది కాలేయ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందంట. అలాగే, లవంగం డిటాక్సిఫైయర్గా పనిచేస్తుందంట. ఇందులో ఉండే ఔషధ గుణాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటం వలన ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపు సమస్యలను తగ్గిస్తుంది. అదే విధంగా కాలేయ పనితీరును మెరుగు పరిచి, ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుందంట.

ప్రతి రోజూ ఉదయం ఒక లవంగాన్ని నమలడం వలన ఇది రక్తంలోని చక్కెరను నియంత్రణలో ఉంచుతుందంట. ఇందులో ఉండే నైగ్రిస్ అనే సమ్మేళనం రక్త కణాలలోని చక్కెరను తొలిగించి, ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాల పనితీరును మెరుగు పరుస్తుందంట. ముఖ్యంగా టైప్ 2 మధుమేహాన్ని తగ్గిస్తుందంట. అందుకే మధుమేహ వ్యాధి గ్రస్తులు రోజూ ఒక లవంగం తీసుకోవడం చాలా మంచిదంట.

రోజూ ఉదయం ఒక లవంగాన్ని నమలడం వలన ఇది నోటిలో, పేగులలోని జీర్ణ ఎంజైమ్ల ఉత్పత్తిని మెరుగు పరిచి, జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. అలాగే దీనిని మీరు ఆహారంలో



చేర్చుకోవడం వలన కూడా కడుపు సంబంధ సమస్యల నుంచి ఉపశమనం కలిగించి, అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుందంట.

ఎముకల ఆరోగ్యానికి లవంగం చాలా మంచిదంట. అందువలన ప్రతి రోజూ ఉదయం ఒక లవంగం తీసుకోవడం వలన ఇది ఎముకలను బలంగా తయారు చేస్తుందంట. అంతే కాకుండ దంత ఆరోగ్యానికి కూడా ఇది చాలా మంచిదంట. లవంగం నమలడం వలన ఇది చిగుళ్ల సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుందంట.

# ఉదయాన్నే గోరు వెచ్చటి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?





ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీర్ణక్రియ సాఫీగా సాగడం,రక్త ప్రసరణను మెరుగు పరచడం ఇలా అనేక లాభాలు ఉన్నాయంట. కాగా అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

మార్నింగ్ లేవగానే ఒక గ్లాస్ గోరువెచ్చటి నీటితో మీరు మీ రోజును ప్రారంభించడం వలన ఇది శరీరంలోని వ్యర్థాలను తొలిగిస్తుందంట. తలనొప్పి, గొంతు సమస్యలు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉశమనం కలిగేలా చేస్తుంది. అలాగే బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. అందుకే ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటిని తాగాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

ఉదయం లేచిన వెంటనే ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన అది మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందంట. ముఖ్యంగా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడమే కాకుండా మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ, ఉబ్బరం వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ సక్రమంగా సాగేలా చేస్తుంది. అందుకే జీర్ణసంబంధ సమస్యలు ఉన్న వారు తప్పకుండా ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగాలంట.



ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుందంట. అంతే కాకుండా శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. బాడీ టెంపరేచర్ను తగ్గిస్తుంది. రాత్రి సమయంలో జీర్ణక్రియ వలన కోల్పోయిన ద్రవాలను నింపడంలో ఇది ఉపయోగపడుతుంది. దీని వలన డీ హైడ్రేషన్ సమస్య రాదు.

చర్మ ఆరోగ్యానికి గోరు వెచ్చటి నీరు చాలా మంచిది. వీటిని ప్రతి రోజూ తాగడం వలన ఇది చర్మాన్ని నిగారింపుగా తయారు చేస్తుంది.మొటిమలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలాగే వేడి నీరు శరీరం నుంచి మలినాలను తొలిగించి, చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. అదే విధంగా చర్మ సమస్యలు రాకుండా



కాపాడుతుందంట.

మనస్సుకు ప్రశాంతత : ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన ఇది మనసుకు హాయిని, ప్రశాంతతను ఇస్తుందంట.గోరు వెచ్చటి నీరు తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగడం, రక్త ప్రసరణ మెరుగుపడటం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవు, దీంతో ఇది మనసుకు కాస్త ప్రశాంతతను ఇస్తుంది. అలాగే రోజు గోరు వెచ్చటి నీరు తాగడం వలన చాలా ఉత్సాహంగా ఉంటారంట.

## మొహమాటంతో ఎవరేపని చెప్పినా 'నో' చెప్పలేకపోవతున్నారా?

# జాగ్రత్త.. మీకు పీకల్లోతు కష్టాలు తప్పవంతే..

ఎవరైనా ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా మొహమాటంతో 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా.. కొంత మందికి కాస్త మొహమాటం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎవరైనా సహాయం అడిగినప్పుడు, లేదంటే ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా భయపడిపోయి అన్ని పనులను నెత్తిన వేసుకోవడం వల్ల ఇతరులు దుర్వినియోగం చేసుకునే అవకాశం ఉంది.

అందుకే ప్రతిదానికీ 'ఎస్'అని చెప్పే ఈ అలవాటుకు వెంటనే గుడ్ బై చెప్పాలి. ఒక వేళ ఇలా చెప్పలేకపోతే లేనిపోని సమస్యలను మనకు మనమే కొని తెచ్చుకుంటున్నట్లు అవుతుంది. కాబట్టి వర్క్ ప్రదేశాల్లో అయినా, మన వ్యక్తిగత జీవితాల్లో అయినా 'వద్దు' అని చెప్పాల్సిన సందర్భాల్లో ఖచ్చితంగా చెప్పేయాలి. ముఖ్యంగా కొన్ని సందర్భాల్లో తప్పనిసరిగా 'నో' చెప్పాలి. 'నో' అని చెప్పే అలవాటును పెంపొందించుకోవడం ఎందుకు ఇంత ముఖ్యమో ఇక్కడ తెలుసుకుందాం..

### నో చెప్పడం ఎంత ముఖ్యమో మీకు తెలుసా?


నో చెప్పే అలవాటును పెంపొందించుకోవడం వల్ల మీ ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరగడమే కాకుండా, ఇతరులు మిమ్మల్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది. అందుకే "నో" చెప్పడం చాలా ముఖ్యం.

### మీ విలువను పెంచుతుంది

ప్రతిదానికీ 'ఎస్' అని చెప్పడం మంచి అలవాటు కాదు. మీ సౌలభ్యం ప్రకారం కొన్ని సందర్భాల్లో నో చెప్పడం కూడా నేర్చుకోవాలి. ఇది మీ విలువను, ఆత్మగౌరవాన్ని పెంచుతుంది.

### ఒత్తిడిని నివారించవచ్చు

మీరు బిజీగా ఉన్నప్పుడు.. ఎవరైనా వచ్చి నా కోసం ఈ పని చేయగలరా? అని అడిగితే మీరు 'ఎస్' అని చెబితే మీ పని ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి అధికంగా వర్క్ ఉన్నప్పుడు.. ఎవరు అడిగినా సరే 'నో' అని చెప్పండి. ఇది మీ మానసిక ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.




### ఆత్మవిశ్వాసం

ప్రతిదానికీ ఎస్ లేదా నో అని చెప్పడం కూడా కాదు. కొన్ని సందర్భాల్లో కాదు అని చెప్పడం నేర్చుకోవాలి. ఇలా మీరు మీ స్వంత నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఇది మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.

### ఆరోగ్యకరమైన సరిహద్దులు

స్పష్టంగా నో చెప్పడం వల్ల ఇతరులు వారి హద్దులను మీరరు. మీ సరిహద్దులను గౌరవిస్తారు. ఇది మీ కోసం జీవించే అవకాశాన్ని ఇస్తుంది. ముఖ్యంగా, ఇతరులు మిమ్మల్ని వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది.

# కొత్తిమీరతో 12 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..ఈ వ్యాధులకు దివ్యౌషధం..!




కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం.

గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. మనం వంటల్లో చాలా రకాల ఆకుకూరలు ఉపయోగిస్తాము. వాటిలో అత్యంత ప్రత్యేకమైనది కొత్తిమీర ఆకు. కొత్తిమీరను అనేక సాంప్రదాయ వైద్య విధానాలలో కూడా ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు త్రాగడం వల్ల గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీరలో ఉండే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగనిరోధక శక్తి బాగున్నప్పుడు, జలుబు, దగ్గు, జ్వరం వంటి కాలానుగుణ వ్యాధులు త్వరగా రావు. కొత్తిమీరలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది.

## కొవ్వును వెన్నలాగా కరిగించే బట్టర్ ఫ్రూట్..!

# ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అవాక్కే..



ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి. అవకాడో ఆరోగ్యకరమైన, పోషకాలు అధికంగా ఉండే పండు. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు దీనిని తినడానికి ఇష్టపడరు. మీరు అవకాడోను క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం బాగుంటే, మీకు డాక్టర్తో అవసరమే ఉండదని చెబుతున్నారు. ప్రధానంగా ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో మోనో అన్శాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవకాడోలో విటమిన్ వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అవకాడోలో చెడు కొలెస్ట్రాల్ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ను పెంచుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫుడ్. అవకాడో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అవకాడోలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. అవకాడోలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి.

## జ్ఞాపక శక్తి కావాలా? అయితే గిన్నెడు

# పెరుగులో అర స్పూన్ ఇది కలిపి తిన్నారంటే..




పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల.. పెరుగు ఆరోగ్యానికి మేలు చేస్తుందని అందరికీ తెలిసిన విషయమే. ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఎముకలను బలపరుస్తుంది. పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. అయితే చక్కెర ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మంది దీనిని తీసుకోవడానికి జంకుతుంటారు. కానీ ఈ విధంగా పెరుగుతో కలిపి చక్కెర తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగుతో చక్కెరను కలిపి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

### పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మాత్రమే కాకుండా శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. పెరుగులో చక్కెర కలపడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. అంతే కాదు పెరుగు, చక్కెర మిశ్రమం రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలాగే శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. పిల్లలకు పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని ఇవ్వడం వల్ల వారి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అలసట, ఒత్తిడి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోజనం తర్వాత ఒక కప్పు పెరుగులో అర టీస్పూన్ చక్కెర కలిపి తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్యల నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. ఈ విధంగా పెరుగు తీసుకోవడం వల్ల గుండెల్లో మంట సమస్య వెంటనే తగ్గుతుంది. శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే, పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మంచిది. దీని వల్ల శరీరం చల్లబడి, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల శారీరక బలం పెరుగుతుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని తీసుకోవడం మంచి ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి త్వరగా బయటపడవచ్చు. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

## ఇలా తెల్ల శనగలు తింటే.. బరువు,

# షుగర్.. రెండూ తగ్గుతాయట..!



సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. మధుమేహం.. ప్రస్తుతం షుగర్ వ్యాధి కామన్గా మారిపోయింది. సరిలేని లైఫ్స్టైల్ కారణంగా నేటి రోజుల్లో చాలా మంది ఈ షుగర్ బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయిందంటే.. దానిని పూర్తిగా నిర్మూలించలేం.. కానీ, సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. రక్తంలోని చక్కర పరిమాణాలు పెరగడంతో పాటు తగ్గడం వంటి సమస్యలకు అనేక కారణాలు ఉండవచ్చు. నిజానికి మంచి ఆహారం తీసుకుంటేనే షుగర్ లెవెల్ ఎల్లప్పుడు కంట్రోల్ గా ఉంటాయి. లేదంటే పెరగడం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అల్పాహారంలో ఎల్లప్పుడూ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహార పదార్థాలు ఎక్కువగా ఉండేటట్టు చూసుకోండి. ఇలాంటివి తింటేనే షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజు తెల్ల శనగలను ఉడికించి తీసుకుంటే మంచి ఫలితాలు పొందుతారు. తెల్ల శెనగల్లు ఐరన్తో పాటు పొటాషియం ఎక్కువ, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ కలిగి ఉంటాయి. కాబట్టి రోజు తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. తెల్ల శనగలను తినడం వల్ల సులభంగా బరువు కూడా తగ్గొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది వెయిట్ లాస్ అయ్యేలా చేస్తుంది. అలాగే తెల్ల శనగలను తినడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా పూర్తిగా తగ్గిపోతాయని నిపుణులు తెలుపుతున్నారు.

## ఇండియన్ రైల్వే సంచలన నిర్ణయం..

# వారి కోసం స్పెషల్ కంపార్ట్‌మెంట్స్



ఈ కంపార్ట్‌మెంట్‌లో సౌకర్యవంతమైన సీటింగ్ విధానాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందులో మూడు సీట్ల బెంచీలు, రెండు సీట్ల బెంచీలు ఉన్నాయి. మొత్తం 13 సీట్ల కెపాసిటీతో, రద్దీ టైమ్‌లో మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుంది. స్టెయిన్‌లెస్ స్టీల్ ట్యూబులర్ పార్టిషన్లు ఏర్పాటు చేశారు.. భారత రైల్వే.. ప్రపంచంలోనే ఇది నాలుగో స్థానంలో ఉంది. భారత్‌లో అతిపెద్ద రవాణా వ్యవస్థ ఇది. ప్రతి రోజు లక్షలాది మంది రైళ్లలో ప్రయాణిస్తున్నారు. అయితే ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూనే ఉంటుంది. ఇండియన్ రైల్వేస్ ) రోజూ కోట్లాది మందిని గమ్యస్థానాలకు చేర్చుతోంది. ఇక రైల్వే శాఖ వృద్ధులు, దివ్యాంగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారిస్తోంది. వారి కోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తుంటుంది. తాజాగా సెంట్రల్ రైల్వే జోన్, ముంబైలోని సబర్బన్ రైలు నెట్‌వర్క్‌లో వృద్ధుల కోసం ప్రత్యేక కంపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేసి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**సీనియర్ సిటిజన్ల కోసం స్పెషల్ కంపార్ట్‌మెంట్:** ఇక రైలులో ప్రయాణించే వృద్ధులకు స్పెషల్ కాంపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయనుంది. ముంబై సబర్బన్ నెట్‌వర్క్‌లోని 'ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ రైలులో ఈ సదుపాయం కల్పించనున్నట్లు సెంట్రల్ రైల్వే తెలిపింది. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ప్రయాణికుల రద్దీ సమయాల్లో వయసు పైబడిన వారికి ప్రయాణాన్ని సౌకర్యంగా చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అయితే ఇది ఒక పైలట్ ప్రాజెక్ట్ మాత్రమే. ఇది విజయవంతం అయితే త్వరలో దశల వారీగా దేశ వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ముంబై వైపు నుంచి ఆరో కోచ్‌లోని లగేజ్ వ్యాన్‌ను సీనియర్ సిటిజన్ల విభాగంగా మార్చారు. ఈ కంపార్ట్‌మెంట్‌ను మాతుంగ వర్క్‌షాప్‌లో తయారు చేశారు. వృద్ధులు ఈజీగా రైలు ఎక్కడానికి, దిగడానికి వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సౌకర్యవంతమైన సీటింగ్ ఏర్పాట్లు: ఇదిలా ఉండగా, ఈ కంపార్ట్‌మెంట్‌లో వృద్ధులకు సౌకర్యవంతమైన సీటింగ్ విధానాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందులో మూడు సీట్ల బెంచీలు, రెండు సీట్ల బెంచీలు ఉన్నాయి. మొత్తం 13 సీట్ల కెపాసిటీతో, రద్దీ టైమ్‌లో వృద్ధులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుంది. స్టెయిన్‌లెస్ స్టీల్ ట్యూబులర్ పార్టిషన్లు ఏర్పాటు చేశారు. వీటిలో ఐ-లెవల్ ప్యానెల్స్, అలాగే పట్టుకోవడానికి వీలుగా గ్రాబ్ పోల్స్ ఉంటాయి. నిలబడినప్పుడు లేదా కదులుతున్నప్పుడు పట్టుకోవడానికి వీలుగా డోర్ వద్ద ఖర్నాల్ వర్టికల్ గ్రాబ్ పోల్స్ కూడా ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సేఫ్టీని పెంచడానికి డోర్ ఫ్రేమ్స్ కింద ఎమర్జెన్సీ నిచ్చెనలు కూడా అమర్చారు.

# 50 శాతం సుంకాలతో బ్రెజిల్‌పై అమెరికా రివెంజ్


## బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన బ్రెజిల్



రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. మీటింగ్ పెట్టినందుకు... రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. మీటింగ్ పెట్టినందుకు, తనను తిట్టినందుకు పన్నులేశారంటే బాగోదుగా.. అందుకే మరో సాకు వెతుక్కున్నారు ట్రంప్. నవ్విపోదురుగాక అన్నట్లే ఉంది ట్రంప్ వ్యవహారం. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోని వేధిస్తున్నారనే ఆరోపణలతో ఆ దేశంపై 50 శాతం సుంకం విధించారు. ఈమధ్యే అమెరికా విధానాలను వ్యతిరేకించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం అదనపు సుంకం విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు. దీనికి బ్రెజిల్ ప్రెసిడెంట్ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. ఈ ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా గట్టి కౌంటర్ ఇచ్చారు. దీంతో ట్రంప్ ఇగో హర్ట్ అయింది. బ్రెజిల్‌పై విధించిన 50 శాతం సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు అమెరికా అధ్యక్షుడు. స్వేచ్ఛా ఎన్నికలపై బ్రెజిల్ దాడులు చేస్తోందని ఆరోపించిన ట్రంప్.. దీనికి ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. బోల్సోనారోపై జరుగుతున్న విచారణని నిలిపివేయాలని డిమాండ్‌చేశారు. బ్రెజిల్ వాణిజ్య విధానాలపై ఎంక్వయిరీ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అయితే కెనడా తర్వాత అమెరికాకు అతిపెద్ద ఉక్కు ఎగుమతిదారుగా ఉన్న బ్రెజిల్.. ట్రంప్ చర్యలను చట్టపరంగానే ఎదుర్కుంటామంటోంది. మరోవైపు.. బ్రెజిల్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం బోల్సోనారోకు మద్దతు ప్రకటించింది. బోల్సోనారో, ఆయన కుటుంబసభ్యులు అమెరికాకు బలమైన భాగస్వాములని ఓ ప్రకటన విడుదల చేసింది. వారిపై, ఆయన అనుచరులపై జరుగుతున్న రాజకీయ హింస సిగ్గు చేటని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అగౌరవపరచడమేనని విమర్శించింది. దీన్ని బ్రెజిల్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ ప్రకటనపై విచారణకు రావాలని యూఎస్ రాయబారిని ఆదేశించింది. 2020లో బ్రెజిల్‌లో జరిగిన ఎన్నికల్లో బోల్సోనారో ఓడిపోయారు. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ అధ్యక్షుడితో పాటు మరో 33 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. అక్కడి సుప్రీంకోర్టు ప్యానెల్‌లో జరుగుతున్న విచారణలో కుట్ర నిజమని తేలితే శిక్ష పడుతుంది.

# మీరు పెట్రోల్ బంకుల్లో ఇంధనం వేసుకుంటున్నారా?

## ఇవి తప్పకుండా తెలుసుకోండి.. లేకుంటే భారీ నష్టమే!



ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. మీరు మీ కారులో కల్తీ పెట్రోల్-డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. అందువల్ల ఇంధన బంకులో పెట్రోల్-డీజిల్ నింపేటప్పుడు కొన్ని.. ఈ రోజుల్లో చాలా బంకుల్లో పెట్రోల్, డీజిల్ కల్తీ జరుగుతుంది. కల్తీపై వాహనదారులు ఆందోళనకు దిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఏదైనా వాహనం ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి అనేక విషయాలను జాగ్రత్తగా చూసుకోవాలి. లేకుంటే ఖర్చులు బాగా పెరిగిపోయే ప్రమాదముంది. వీటిలో ఒకటి పెట్రోల్-డీజిల్. వాహనాలు పెట్రోల్, డీజిల్ శక్తితో మాత్రమే నడుస్తాయి. అందువల్ల మీరు మీ కారులో గానీ, బైక్‌లో గానీ బంకుల్లో పెట్రోల్-డీజిల్ వేసుకునేటప్పుడు కొన్ని విషయలను తెలుసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి.

మీరు మీ కారులో కల్తీ పెట్రోల్-డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. అందువల్ల ఇంధన బంకులో పెట్రోల్-డీజిల్ నింపేటప్పుడు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు టెక్ నిపుణులు. అనేక ఇంధన బంకులలో లాభాల కోసం పెట్రోల్, డీజిల్‌ను కల్తీ చేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులకు నష్టం వాటిల్లుతోంది. ఇంధన కేంద్రాలు చౌకైన, సులభంగా లభించే ద్రవాన్ని కలిపి పెట్రోల్, డీజిల్ పరిమాణాన్ని పెంచుతాయి.

పెట్రోల్లో ఏం కలుపుతారు?: సాధారణంగా నాఫ్తాను పెట్రోల్‌లో కలుపుతారు. నాఫ్తా ఒక పెట్రోకెమికల్, పెట్రోల్ లాగా కనిపిస్తుంది. అయితే, దాని ధర తక్కువగా ఉంటుంది. అందుకే దానిని పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ఇంజిన్ జీవితకాలం తగ్గడం ప్రారంభమవుతుంది. ? వాహనం అకస్మాత్తుగా ఆగిపోతుంది. ? సైలెన్సర్, స్పార్క్ ప్లగ్ దెబ్బతింటాయి. ? వాహనం పికప్ తగ్గుతుంది.

ఎల్లప్పుడూ గుర్తింపు పొందిన ఇంధన స్టేషన్ నుండి మాత్రమే పెట్రోల్ లేదా డీజిల్ వేసుకోండి. ఇంధనం నింపే ముందు మీటర్‌ను తనిఖీ చేయండి. ప్రిస్క్రిప్షన్ తీసుకోకుండా వెళ్లవద్దు.

పెట్రోల్, డీజిల్ సాంద్రతను ఎలా తనిఖీ చేయాలి? ? శుభ్రమైన కంటైనర్‌లో ఇంధనాన్ని పోయాలి. ? పెట్రోల్-డీజిల్ నమూనాలో హైడ్రోమీటర్‌ను వేయండి. ? పెట్రోల్ సాంద్రత 730 నుండి 800 మధ్య ఉంటుంది. అటువంటి ఇంధనాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. ? డిస్నిటి సాంద్రత 730 కంటే తక్కువ, 800 కంటే ఎక్కువ ఉంటే, అటువంటి ఇంధనం కల్తీ కావచ్చు. ? డీజిల్ సాంద్రత 830 నుండి 900 మధ్య ఉంటుంది.

# అదృష్టం అంటే ఇదేనేమో.. కేవలం లక్ష పెట్టుబడితో రూ.1.5 కోట్ల రాబడి



ఈ కంపెనీ షేరు ధర ప్రస్తుతం 1100 పైన నడుస్తోంది. కానీ ఒకప్పుడు ఈ షేరు రూ.10 కంటే తక్కువ ధరకే లభించేదని మీకు తెలుసా ? ఇప్పుడు ఈ షేరులో సకాలంలో పెట్టుబడి పెట్టి ఓపికగా ఉన్న వారికి.. స్టాక్ మార్కెట్లో హెచ్చుతగ్గులు సర్వసాధారణం. కానీ దీర్ఘకాలంలో భారీ లాభాలను ఇచ్చే కొన్ని స్టాక్‌లు ఉన్నాయి. అలాంటి వాటిలో ఒకటి మద్యం తయారు చేసే అసోసియేటెడ్ ఆల్కహాల్స్ అండ్ బెవరేజెస్ లిమిటెడ్. ఈ కంపెనీ స్టాక్ గత కొన్ని సంవత్సరాలుగా పెట్టుబడిదారులకు మల్టీబ్యాగర్ రాబడిని ఇచ్చింది. ఈ స్టాక్‌లో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన ఎవరైనా నేడు లక్షాధికారి అయ్యారు. ఈ కంపెనీ షేరు ధర ప్రస్తుతం 1100 పైన నడుస్తోంది. కానీ ఒకప్పుడు ఈ షేరు రూ.10 కంటే తక్కువ ధరకే లభించేదని మీకు తెలుసా ? ఇప్పుడు ఈ షేరులో సకాలంలో పెట్టుబడి పెట్టి ఓపికగా ఉన్న వారికి కోట్ల విలువైన ఆస్తిగా మారింది. బుధవారం స్టాక్ మార్కెట్ స్వల్పంగా క్షీణించింది. అసోసియేటెడ్ ఆల్కహాల్స్ షేర్లు దాదాపు రూ.1,175.90 వద్ద ట్రేడవుతున్నాయి. గత ఒక సంవత్సరంలో ఈ స్టాక్ దాదాపు 74% రాబడిని ఇచ్చింది. ఒక సంవత్సరం క్రితం దీని ధర రూ,678 కాగా, ఇప్పుడు అది రూ.1180కి చేరుకుంది. ఈ కాలంలో ఈ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయి 1496కి కూడా చేరుకుంది. రెండు సంవత్సరాల గురించి మాట్లాడుకుంటే ఈ కాలంలో అది దాదాపు 180% రాబడిని ఇచ్చింది. అంటే, ఒక పెట్టుబడిదారుడు రెండు సంవత్సరాల క్రితం దానిలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు దాని విలువ రూ.2.80 లక్షలు ఉండేది. మరోవైపు ఐదు సంవత్సరాలలో ఇది 368% వృద్ధిని నమోదు చేసింది. ఐదు సంవత్సరాల క్రితం రూ.1 లక్ష పెట్టుబడి ఇప్పుడు రూ. 4.68 లక్షలకు పెరిగింది .

**లక్ష ఉన్నవారు నేడు లక్షాధికారులు:** ఈ స్టాక్ 11 సంవత్సరాల పనితీరును పరిశీలిస్తే.. ఫిబ్రవరి 2014లో ఈ కంపెనీ వాటా కేవలం రూ.9 మాత్రమే. నేడు అదే వాటా రూ.1180కి చేరుకుంది. అంటే ఇది 13,000% కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. అంటే 11 సంవత్సరాల క్రితం ఎవరైనా ఈ స్టాక్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు దాని విలువ రూ. 1.30 కోట్ల కంటే ఎక్కువగా ఉండేది. కేవలం లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టడం ద్వారా లక్షాధికారి కావడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ మరొకటి లేదు.

# మగువలకు బిగ్ షాక్.. నేడు మళ్లీ పెరిగిన బంగారం ధర!







మగువలకు బిగ్ షాక్ తగిలింది. తగ్గుతూ వస్తుంది అనుకున్న బంగారం ధర నేడు మరోసారి పెరుగుతూ బంగారం ప్రియులను నిరాశకు గురి చేసింది. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికీ లేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బంగారమే ముందుంటుంది. మగువలకు బిగ్ షాక్..మళ్లీ పెరిగిన బంగారం ధర! మగువలకు బిగ్ షాక్ తగిలింది. తగ్గుతూ వస్తుంది అనుకున్న బంగారం ధర మరోసారి పెరుగుతూ బంగారం ప్రియులను నిరాశకు గురి చేసింది. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికీ లేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బంగారమే ముందుంటుంది. ఇక త్వరలో శ్రావణ మాసం కూడా ప్రారంభం అవుతుండటంతో చాలా మంది శుభకార్యాలు చేస్తుంటారు. దీంతో ఇప్పుడే గోల్డ్ కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. ఇలాంటి సమయంలో బంగారం ధర పెరగడం వారికి నిరాశకు గురి చేస్తుంది. మగువలకు బిగ్ షాక్..మళ్లీ పెరిగిన బంగారం ధర! మగువలకు బిగ్ షాక్ తగిలింది. తగ్గుతూ వస్తుంది అనుకున్న బంగారం ధర మరోసారి పెరుగుతూ బంగారం ప్రియులను నిరాశకు గురి చేసింది. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికీ లేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బంగారమే ముందుంటుంది. ఇక త్వరలో శ్రావణ మాసం కూడా ప్రారంభం అవుతుండటంతో చాలా మంది శుభకార్యాలు చేస్తుంటారు. దీంతో ఇప్పుడే గోల్డ్ కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. ఇలాంటి సమయంలో బంగారం ధర పెరగడం వారికి నిరాశకు గురి చేస్తుంది.

ప్రస్తుతం గోల్డ్ రేట్స్ అనేవి ఆకాశాన్నంటుతున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే గోల్డ్ రేట్స్ లక్షమార్క్ దాటిన విషయం తెలిసిందే. కాగా, నేడు బుధ వారం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. జూలై 9, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,850 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.90,610గా ఉంది.

జూలై 9, 2025 మంగళ వారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,840గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.98,850గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.90,600గా ఉండగా, నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.90,610గా ఉంది.

ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,850 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,610 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,850 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,610లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,19,800 లుగా ఉంది. వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,850, 22 క్యారెట్ల ధర రూ.90,610లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది.

# హెచ్‌డీఎఫ్‌సీ వినియోగదారులకు బిగ్ రిలీఫ్.. బ్యాంకు కీలక నిర్ణయం..!

మీరు రుణం తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే, ఇది అనుకూలమైన సమయం కావచ్చు. ఈ తగ్గింపు కస్టమర్లకు స్వల్ప ఉపశమనం కలిగించవచ్చని నిపుణులు అంటున్నారు. కానీ వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, రుణ నిబంధనలను బట్టి వాస్తవ పొదుపులు మారవచ్చు. అలాగే.. దేశంలోని అతిపెద్ద బ్యాంక్ తన కస్టమర్లకు పెద్ద బహుమతిని ఇచ్చింది. మీరు బ్యాంక్ నుండి గృహ రుణం తీసుకుంటే మీకు పెద్ద ఉపశమనం లభిస్తుంది. బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించింది. ఈ తగ్గింపు అమలులోకి వచ్చాయి. భారతదేశపు అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు తన(మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ రేట్లను తగ్గించింది. దీని కారణంగా మీ గృహ రుణ %జువీ×% తగ్గనుంది. కొత్త వడ్డీ రేట్లు వివిధ కాలపరిమితి రుణ రేట్లపై వర్తిస్తాయని బ్యాంక్ తెలిపింది. HDFC బ్యాంక్ MCLRలో 30 బేసిస్ పాయింట్లు (0.05% నుండి 0.30% వరకు) తగ్గింపును ప్రకటించింది. ఈ మార్పు గృహ రుణాలు, ఆటో రుణాలు, ఇతర రుణాల వడ్డీ రేట్లను ప్రభావితం చేస్తుంది. కొత్త రేట్లు జూలై 7, 2025 నుండి అమలులోకి వచ్చాయి.

1 సంవత్సరం గతంలో ఇది 9.10% ఉండగా, ఇప్పుడు అది 8.80%కి తగ్గింది (30 బేసిస్ పాయింట్ల తగ్గింపు)

6 నెలల గతంలో ఇది 8.95%గా ఉండగా, ఇప్పుడు అది 8.75%కి తగ్గింది (20 బేసిస్ పాయింట్ల తగ్గింపు)

3 నెలల గతంలో ఇది 8.70%, ఇప్పుడు అది 8.65%కి తగ్గింది (5 బేసిస్ పాయింట్ల తగ్గింపు)


1 నెల గతంలో ఇది 8.60% ఉండగా, ఇప్పుడు అది 8.55%కి తగ్గింది (5 బేసిస్ పాయింట్ల తగ్గింపు)

**గృహ రుణాలు, ఇతర రుణాలపై ప్రభావం:** గృహ రుణాలు సాధారణంగా 1-సంవత్సరంతో అనుసంధానిస్తారు. ఈ తగ్గింపు గృహ రుణ వినియోగదారులపై అత్యధిక ప్రభావాన్ని చూపుతుంది. ఇది మాత్రమే కాదు, వడ్డీ రేట్లు తగ్గడం వల్ల గృహ రుణాలు ఇప్పుడు మరింత సరసమైనవిగా మారతాయి. ఆటో రుణాలు, వ్యక్తిగత రుణాలు వంటి ఇతర రుణ సౌకర్యాల ఖర్చు కూడా తగ్గవచ్చు. అయితే, గృహ రుణం తీసుకొని ఫ్లోటింగ్ రేటుపై ఉన్నవారికి వారి నెలవారీ తగ్గవచ్చు. రూ. 50 లక్షల గృహ రుణంపై 0.30% తగ్గింపు రుణ కాలపరిమితిని బట్టి నెలవారీ లో రూ. 1500-2000 వరకు ఆదా అవుతుంది. ఈ తగ్గింపు రుణ వినియోగదారులకు




ఉపయోగమే. ఎందుకంటే రుణ ఖర్చును తగ్గిస్తుంది. ఈ నిర్ణయం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యత పెరుగుదలకు, వినియోగదారుల వ్యయాన్ని ప్రోత్సహించడానికి సంకేతం కావచ్చు. అయితే, రెపో రేటుతో అనుసంధానించిన రుణాలు ఉన్నవారికి ఈ తగ్గింపు ప్రయోజనం లభించదు. మీరు రుణం తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే, ఇది అనుకూలమైన సమయం కావచ్చు. ఈ తగ్గింపు కస్టమర్లకు స్వల్ప ఉపశమనం కలిగించవచ్చని నిపుణులు అంటున్నారు. కానీ వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, రుణ నిబంధనలను బట్టి వాస్తవ పొదుపులు మారవచ్చు.

# రూ.50 వేలకే అద్భుతమైన ఎలక్ట్రిక్ స్కూటర్.. లైసెన్స్ అవసరం లేదు.. ఇబ్బంది లేదు.. మైలేజీ అదుర్స్!



ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ పనితీరు మునుపటి కంటే మరింత మెరుగ్గా మారింది. ఉపయోగించిన నగరాల ప్రకారం.. దీనిని 3 మోడళ్లలో విడుదల చేశారు. ప్రత్యేకత ఏమిటంటే కొత్త ఈవా 2025 గరిష్ట వేగం గంటకు 25 కి.మీ. అలాగే.. ఎలక్ట్రిక్ వాహనాల హవా పెరిగిపోతోంది. మార్కెట్లో రోజురోజుకు సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లు అందుబాటులోకి వస్తున్నాయి. జలియో-ఇ మొబిలిటీ తన ఈవా ఎలక్ట్రిక్ స్కూటర్ కొత్త అప్‌డేట్ వెర్షన్‌ను విడుదల చేసింది. ఫేస్‌లిఫ్ట్ మోడల్‌తో ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ పనితీరు మునుపటి కంటే మరింత మెరుగ్గా మారింది. ఉపయోగించిన నగరాల ప్రకారం.. దీనిని 3 మోడళ్లలో విడుదల చేశారు. ప్రత్యేకత ఏమిటంటే కొత్త ఈవా 2025 గరిష్ట వేగం గంటకు 25 కి.మీ. అలాగే ఇది ఒకే ఛార్జ్‌పై 120 కి.మీ వరకు ప్రయాణించగలదు. ఈ వేగంతో స్కూటర్‌ను నడపడానికి డ్రైవింగ్ లైసెన్స్ అవసరం లేదు. దానిని వద్ద నమోదు చేసుకోవలసిన అవసరం కూడా లేదు. ఈవా ఎలక్ట్రిక్ స్కూటర్ 150 %ఎఎ% మంచి గ్రౌండ్ క్లియరెన్స్ కలిగి ఉంది. ఇది కఠినమైన రోడ్లపై కూడా సులభంగా ప్రయాణిస్తుంది. ఈ స్కూటర్ పవర్‌ఫుల్ 60/72 దీఊజ మోటారును కలిగి ఉంది. ఇది పూర్తిగా ఛార్జ్ అయిన తర్వాత 1.5 యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తుంది. ఈ స్కూటర్ 85 కిలోల బరువు ఉంటుంది. అలాగే 150 కిలోల వరకు భారాన్ని మోయగల సామర్థ్యం ఉంటుంది. అంటే దానిపై ఇద్దరు వ్యక్తులు హాయిగా ప్రయాణించవచ్చు.

**ఎలక్ట్రిక్ స్కూటర్ 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు:** ఈ స్కూటర్‌ను కంపెనీ లిథియం-అయాన్, జెల్ బ్యాటరీ వేరియంట్లలో అందిస్తోంది. లిథియం-అయాన్ వేరియంట్లలో60V/30AH మోడల్ ధర రూ.64,000. ఇది 90-100 కి.మీ. అయితే 74%ఎ/32ూాన% వెర్షన్ రూ.69,000 ధర గల మోడల్ 120 కి.మీ. జెల్ బ్యాటరీ వేరియంట్లలో 60V/32AH మోడల్ ధర రూ.50,000, ఇది 80 కి.మీ. అలాగే 72 వెర్షన్ ధర రూ.54,000. ఇది 100 కి.మీ.

**ఛార్జింగ్ సమయం, ఫీచర్లు:** స్కూటర్ ఛార్జింగ్ సమయం బ్యాటరీని బట్టి మారుతుందని గమనించాలి. లిథియం-అయాన్ బ్యాటరీ ఛార్జ్ చేయడానికి దాదాపు నాలుగు గంటలు పడుతుంది. జెల్ బ్యాటరీ పూర్తిగా ఛార్జ్ కావడానికి 8 నుండి 10 గంటలు పడుతుంది. హైడ్రాలిక్ షాక్ అబ్జార్బర్‌లు అందించింది కంపెనీ. ఇది డిజిటల్ డిస్‌ప్లే, డేటైమ్ రన్నింగ్ లైట్లు, కీలెస్ డ్రైవ్, యాంటీ-థెఫ్ట్ అలారం, పార్కింగ్ గేర్, ఛార్జింగ్ పోర్ట్, ప్యాసింజర్ ఫుట్‌రెస్ట్ వంటి అనేక సౌకర్యాలను కలిగి ఉంది. స్కూటర్ మునుపటిలాగే నీలం, బూడిద, తెలుపు, నలుపు రంగు ఎంపికలలో అందుబాటులో ఉంది.

**ఎలక్ట్రిక్ స్కూటర్ వారంటీ:** మంచి విషయం ఏమిటంటే కంపెనీ ఈ స్కూటర్‌పై రెండేళ్ల వారంటీని, అన్ని బ్యాటరీ వేరియంట్లపై ఒక సంవత్సరం వారంటీని ఇస్తోంది. ఈ కంపెనీ ZELIO E మొబిలిటీ 2021 లో ప్రారంభమైంది. అలాగే ఇప్పటివరకు దీనికి 2 లక్షలకు పైగా కస్టమర్లు ఉన్నారు. దీనికి ఇప్పటివరకు దేశంలో 400 డీలర్ స్టోర్‌లు ఉన్నాయి. 2025 చివరి నాటికి డీలర్‌షిప్‌ల సంఖ్యను 1,000 కి పెంచాలని కంపెనీ కోరుకుంటోంది.

## 'సూపర్‌మ్యాన్' సినిమాకు సెన్సార్ కట్స్




సినిమా సెన్సార్‌పై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ తీసుకుంటున్న నిర్ణయాలు మరోసారి విమర్శలకు దారి తీస్తున్నాయి. ఈ ఏడాది విడుదలైన మోహన్‌లాల్ ఎంపురాన్ సినిమాతో పాటు, ఇటీవల వచ్చిన జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాలకూ సెన్సార్ పలు కోతలు సూచించిన విషయం తెలిసిందే. దీంతో సెన్సార్ బోర్డు నిర్ణయాలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఇండియాలో తాజాగా విడుదలైన హాలీవుడ్ చిత్రం 'సూపర్‌మ్యాన్' సినిమాలో కూడా 33 సెకన్ల రొమాన్స్ సన్నివేశాన్ని తొలగించడంపై సినీ ప్రియులు, విశ్లేషకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఇష్టానుసారం కత్తిరించడం వల్ల సినిమా తన సహజత్వాన్ని కోల్పోతుందని, కొన్ని చోట్ల సన్నివేశాలు అర్థం కాకుండా ఉన్నాయని ఇటీవల ప్రీమియర్ చూసిన ప్రేక్షకులు పేర్కొన్నారు. అయితే సెన్సార్ తీసుకుంటున్న ఈ ఏకపక్ష నిర్ణయాలపై నటి శ్రేయా ధన్వంతరి ఆగ్రహం వ్యక్తంచేశారు. సూపర్‌మ్యాన్ సినిమాలో సెన్సార్ కట్ చేసింది నిజమైతే, ఈ ఘటన తనకు నవ్వు తెప్పిస్తుంది అన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక అనవసరమైన విషయం మన దృష్టికి వస్తుందని, ఇది మనకున్న సమస్యల్లో చిన్నదే కావచ్చు కానీ మిగతా పెద్ద సమస్యల గురించి మనం ఏమైనా ఆలోచిస్తున్నామా అంటే లేదు. ఇలానే ప్రతిరోజూ ఏదో ఒక చెత్త విషయం జరుగుతూనే ఉందంటూ శ్రేయా తన ఆవేదన వ్యక్తం చేసింది. శ్రేయా సినిమాల విషయానికి వస్తే, తెలుగులో నాగ చైతన్య 'జోష్' సినిమాతో పాటు 'స్నేహగీతం' సినిమాలో నటించారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ శ్రేయాకి మంచి గుర్తింపును తీసుకువచ్చింది.

## రీఎంట్రీ ఇస్తోన్న వడ్డే నవీన్

### కాకపోతే ఓ ట్విస్ట్!



సినిమా ఇండస్ట్రీలో స్టార్‌డమ్ సంపాదిస్తే సరిపోదు, దాన్ని అలాగే కాపాడుకోగలిగాలి. లేదంటే ఏమాత్రం తేడా వచ్చినా వెండితెరపై కనిపించకుండా పోతారు. టాలీవుడ్ హీరో వడ్డే నవీన్ విషయంలో ఇదే జరిగింది. ఒకప్పుడు ఎన్నో హిట్ సినిమాలు చేసిన ఇతడు చాలా కాలంగా తెలుగు తెరకు కనిపించకుండా పోయాడు. ప్రముఖ నిర్మాత వడ్డే రమేశ్ కుమారుడిగా నవీన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టాడు. కోరుకున్న ప్రియుడు చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. రెండో సినిమా పెళ్లితో నవీన్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. మనసిచ్చి చూడు, స్నేహితులు, చెప్పాలని ఉంది, చాలా బాగుంది, మా ఆవిడ మీద ఒట్టు మీ ఆవిడ చాలా మంచిది వంటి పలు సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. చివరగా 2016లో ఎటాక్ చిత్రంలో కనిపించాడు. ఆ తర్వాత వెండితెరపై కనిపించనేలేదు. 9 ఏళ్ల తర్వాత ఇతడు విలన్‌గా రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ఆ మధ్య ప్రచారం జరిగింది. కానీ ఇంతవరకు దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. యాక్టింగ్ సంగతి పక్కనపెడితే నవీన్ నిర్మాతగా మారనున్నాడు. వడ్డే క్రియేషన్స్ పేరిట నిర్మాణ సంస్థను ప్రారంభించినట్లు తెలుస్తోంది. నటుడిగా కమ్‌బ్యాక్ ఇస్తాడనుకుంటే ఇలా నిర్మాత అవతారం ఎత్తి ట్విస్ట్ ఇచ్చాడంటున్నారు అభిమానులు. ఏదేమైనా సినిమా ఇండస్ట్రీలో నవీన్ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నారు.

## పెళ్లి అంటేనే భయమేస్తోంది



ఇంటర్నెట్ డెస్క్: తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకుంటుంటారు నటి శ్రుతి హాసన్ మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. శ్రుతి పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే..

**అది జీవితకాలపు బాధ్యత..**

"నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యత"

**తొలి విజయాన్ని ఇచ్చిన టాలీవుడ్..**

"పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలేనన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది"

**ఒకరితో ఒకరిని పోల్చలేం..**

"మా నాన్న రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం" అని శ్రుతి వివరించారు.

## ఓటీటీలోకి 'కలియుగం-2064'

ఇంటర్నెట్ డెస్క్: శ్రద్ధా శ్రీనాథ్, కిశోర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కలియుగం-2064' ప్రమోద్ సుందర్ దర్శకత్వంలో రూపొందింది. తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రం మే 9న విడుదలైంది. ఇప్పుడీ మూవీ సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. గతేడాది సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇదేతరహాలో 'కలియుగం-2064'ను రూపొందించారు. గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. 2064 సంవత్సరంలో ఈ మానవాళికి ఏమవుతుంది.. ఎలాంటి మార్పులు సంభవిస్తాయి? అనే విషయాల్ని ఆధారంగా చేసుకొని తెరకెక్కించారు.



## బుల్లితెరపై సర్ప్రైజ్ ఇచ్చిన తండేల్



హిట్టు కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్న నాగచైతన్యకు తండేల్ రూపంలో సూపర్ సక్సెస్ దక్కడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. ఫిబ్రవరిలో రిలీజైన ఈ ఎమోషనల్ ఎంటర్ టైనర్ చైతుకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచి మార్కెట్ ని నిలబెట్టింది. మరీ ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే స్థాయిలో కాకపోయినా డ్రైగా అనిపించే ఫిబ్రవరిలో అంత విజయం సాధించడం విశేషమే. అయితే అసలు ట్విస్టు ఇది కాదు. తండేల్ హోమ్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ అయ్యిందని చెప్పడానికి శాటిలైట్ టిఆర్పి రేటింగ్ నిదర్శనంగా నిలుస్తోంది. నిజానికి ఇంత రెస్పాన్స్ బహుశా ఫ్యాన్స్ ఊహించి ఉండరు.టీవీ వర్గాల రిపోర్ట్స్ ప్రకారం తండేల్ టెలివిజన్ ప్రీమియర్ 10.32 రేటింగ్ తెచ్చుకుంది.

ఈ సంవత్సరం ఇలా డబుల్ డిజిటల్ తెచ్చుకున్న సినిమాలు రెండే. సంక్రాంతికి వస్తున్నాం 15.92 తో అగ్ర స్థానంలో ఉండగా పుష్ప 2 ది రూల్ 12.61 తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఇప్పుడు తండేల్ మూడో స్థానం తీసుకుంది. వెంకటేష్, బన్నీ సినిమాలతో పోలిస్తే చైతు మూవీ థియేట్రికల్ గా భీభత్సంగా ఆడలేదు. కానీ చిన్నితెరపై మాత్రం వాటితో పోటీ పడే స్థాయిలో పెర్ఫార్మ్ చేసింది. సముద్రం బ్యాక్ డ్రాప్, చైతన్య సాయిపల్లవిల జంట, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెరసి రీచ్ ఎక్కువ వచ్చేందుకు దోహదపడ్డాయి. ఒకపక్క శాటిలైట్ మార్కెట్ అంతకంతా పడిపోతోందని నిర్మాతలు టెన్షన్ పడుతున్న ట్రెండ్ లో తండేల్ కొచ్చిన నెంబర్లు ఉత్సాహాన్ని ఇచ్చేవే. కాకపోతే అన్ని సినిమాలకు ఇలాంటి ఫలితాలు ఆశించలేం. ఓటిటిలో నెల రోజులకే కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు వస్తున్న నేపథ్యంలో యాడ్స్ తో కూడిన ప్రసారాన్ని చూసేందుకు ఎక్కువ శాతం ప్రేక్షకులు మొగ్గు చూపడం లేదు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332